విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 04 మార్చి 2025 8 పేజీలు

వీఎంసీలో సుపరిపాలనేదీ..!

- సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర - విజయవాడ (చిట్టినగర్): విజయవాడ నగర వాసులు పన్నులు కడుతున్నా.. సుపరిపాలనలేని దుస్థితికి నగరపాలక సంస్థ దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం దాసరిభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగరంలో 64 డివిజన్ లకు 49 డివిజన్ లలో వైయస్సార్ పార్టీ కి కార్పొరేటర్లు గెలిచి, మేయర్, స్టాండింగ్ కమిటీ లు ఉండినప్పటికీ, పాలకపక్షమే ఎవరో..! ప్రతిపక్షమెవరో... తెలియని దుస్థితిలో నగరపాలక సంస్థ ఉండటం విచారకరమన్నారు. 1981-86 నగరపాలక సంస్థ ప్రత్యేక్ష,

- మిగతా 2 లో

సీపీఐ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర- పెదకూరపాడు : గ్రామీణ ప్రాంతాలలో సీపీఐ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ అన్నారు. నియోజర కేంద్రమైన పెదకూరపాడులో శాఖ సమావేశానికి నేలపాటి ఏసోబు అధ్యక్ష వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సమస్యలు అధ్యాయం చేసి అధికారుల దృష్టికి ప్రజాప్రతిని దృష్టికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి సిపిఐ కార్యకర్తపై ఉందన్నారు. ముఖ్యంగా పేదలకు నివేశ స్థలాలు దరఖాస్తులు పెట్టించాలని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్నం ప్రాంతంలో రెండు సెంట్లు పేద ప్రజలకు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని నివేశ స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని అన్నారు. పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ వంద సంవత్సరాలు సిపి వ్యవస్థాప దినోత్సవం పురస్కరించుకొని పెదకూరపాడులో మాజీ ఎమ్మెల్యే దర్శి లక్ష్మయ్య అంబటి హనుమంతరావు దర్శి పానకాలరావు వర్ధంతిలను ఘనంగా అన్నారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్చంద్ర జ్యోతి శ్రీ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంపై ప్రతి సీపీఐ కార్యకర్తకు

- మిగతా 2 లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : మంగళవారం సా.: 6:20
సహార్ : బుధవారం ఉ.: 5:05

నిష్పక్షపాతంగా పని చేయండి : సీపీ 4లో

మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి 8లో

మహిళలను వంచించిన బడ్జెట్

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ మహిళలందరినీ వంచించిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం దాసరి భవన్ వద్ద ఏపీ మహిళా సమాఖ్య విజయవాడ నగర అధ్యక్షులు ఓర్సు భారతి అధ్యక్షతన జరిగిన శాఖ కౌన్సిల్ సమావేశంలో దుర్గాంబ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి మహిళలకు అనేక ఆకర్షితమైన వాగ్దానాలు మ్యానిఫెస్టోలో పొందుపరిచి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గతవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీరు గమనిస్తే వాగ్దానాలు అమలును విస్మరించిందిగా ఉందని స్తుందని ఆరోపించారు. 19 నుండి 59 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు నెలకు 1500 ఇస్తామని, బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం మహశక్తి పథకం మాయమై పోయినట్లు కాదా..? మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తామని ఉచిత బస్సు పథకం ఊహలకి పరిమితం కాదా..? విద్యార్థులకి ఇచ్చే ఫీజు సహాయాన్ని వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇస్తామని

- మిగతా 2 లో

తెలంగాణలో హోంగార్డులను ఏపీకి బదిలీ చేయాలి

రెండు ప్రభుత్వాలకు ఏఐవైఎఫ్ నాయకుల వినతి

విశాలాంధ్ర - దాచేపల్లి: తెలంగాణ ప్రాంతంలో ఏళ్ల తరబడి పని చేస్తున్న హోంగార్డులను తక్షణమే ఏపీకి బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభానీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం నరసరావుపేట డీఆర్వో మురళికి ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం సుభానీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు నియమితులైన వేల మంది హోం గార్డుల్లో మూడొంతులు తెలంగాణలోనే ఉద్యోగులుగా ఉన్నారని, రాష్ట్ర విభజన అనంతరం కూడా వారంతా అక్కడే పని చేస్తున్నట్లు వివరించారు. దాదాపు పుష్కర కాలం నుంచి అక్కడే ఉన్నట్లు తెలిపారు. వారంతా తెలంగాణలో ఉద్యోగాలు చేస్తుండగా, వారి కుటుంబాలన్నీ ఏపీలోనే ఉన్నాయన్నారు. వారక్కడ, వీరిక్కడ ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. కావున వారందరినీ ఏపీకి పంపించడానికి తెలంగాణ ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు . దీనికి ఏపీ ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి అందరినీ సొంత రాష్ట్రానికి తీసుకురావాలని కోరారు. ఈ సమస్యను ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ తీసుకుని పరిష్కరించి హోం గార్డులకు తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు. డీఆర్వోకు వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐవైఎఫ్ నాయకులు మల్లికార్జున్, రాంబాబు నాయక్ ఉన్నారు.

మహిళా శక్తి, యుక్తిని చాటిచెప్పాలి

కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర - విజయవాడ (కృష్ణలంక) : మహిళా శక్తి, యుక్తిని చాటిచెప్పేలా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల సన్నద్ధతపై కలెక్టర్ సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో సహా వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి గౌరవించేందుకు ఏటా మార్చి 8న అంతర్జాతీయ

- మిగతా 2 లో

కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

ఆధిక్యంలో కూటమి అభ్యర్థి ఆలపాటి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపు గుంటూరులోని ఏసీ కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 27వ తేదిన ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్ట భద్రుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికల ఓటింగ్ జరి గిన విషయం విధితమే. ఈ ఎన్నికల్లో దాదాపు 69.5 శాతం పోలింగ్ జరిగింది. సుమారు 2.41 లక్షల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్న విషయం తెలిసిందే. ఎన్నికల కౌంటింగ్ ను రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ తేజ, డీఆర్వో ఖాజావలి నిరంతరం పర్యవేక్షిస్తూ కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. ఉదయం బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాలుకు చేర్చి పోలింగ్ అయిన ఓట్లు సరిచూసి వాటిని బండల్లుగా చేపట్టారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి మొత్తం 371 ఓట్లు పోలవ్వగా ఇందులో 316 ఓట్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయి. 55 ఓట్లు చెల్లుబాటు కాలేదు. నాన్ వ్యాలిడ్ ఓట్లనే వేరుచేసి వ్యాలిడ్ ఓట్లను మొదటి ప్రాధా న్యత ఓటు ప్రకారం అభ్యర్థులకు కేటాయించిన ట్రే లలో వేసి లెక్కించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతున్నారు. మూడో రౌండ్ లో ఆలపాటి రాజాకు



16,722 ఓట్లు రాగా.. పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు కు 7,403 ఓట్లు వచ్చాయి. దీంతో మూడో రౌండ్ ముగిసే సరికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ 30,065 ఓట్ల మెజార్టీతో దూసుకుపోతున్నారు. మొదటి రౌండ్‌లో ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్ లో 17,506 ఓట్లు, మూడో రౌండ్‌లో 16,722 చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710, మూడో రౌండ్‌లో 7403 చొప్పు న ఓట్లు సాధించారు. మూడు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి 30,065 ఓట్ల మెజార్టీతో దూసుకెళ్తున్నారు. తొమ్మిది రౌండ్ల లో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు.

మొదటిపేజీ తరువాయి

వీఎంసీలో...

పరోక్ష ఎన్నికలలో కమ్యూనిస్టుల పాలనలో ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం, 1995-2000 రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీని, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి నిధులు రాబట్టి, నగరాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించామని గుర్తుచేశారు. విజయవాడ నగర పాలక సంస్థ పాలక పక్షంలో ఉన్న స్టాండింగ్ కమిటీ, మేయర్ రాష్ట్రంలో అధికారంలో లేమనే కుంటి సాకులు చెప్పడం సరైనదికాదని హితవు పలికారు. ఇప్పటికే ఆర్ ఐ, బిల్ కలెక్టర్లు ఆయా ప్రాంతాల ఇంటి యజమానులను ఇంటి పన్నులు కట్టండని వత్తిడి తెస్తున్నారని చెప్పారు. వియంసి లోగో లో టాక్స్ టు వర్క్ అని ఉందని, పన్నులు కడుతున్నాం... పాలన ఎక్కడనే అనే అడిగే దుస్థితికి పరిస్థితులను కల్పించవద్దని తెలిపారు. మురిగినీటిపారుదల సక్రమంగా లేక పోవడం, మలేరియా డిపార్ట్మెంట్ కి ఇచ్చే పెరధాన్ దోమల నివారణ ఆయిల్స్ సప్లై చేయలేకపోవడమనే దుస్థితికి వచ్చిందని మండిపడ్డారు. మరోపక్క సింగినగర్ డంపింగ్ యార్డ్‌కు చెత్తను తరలించేందుకు వాహనాలు లేవని ఆఫీసర్లు చెప్పటంతో వియంసి పాలక పక్షం ఘోర వైఫల్యం చెందిందన్నారు. విజయవాడ నగరంలో 3 నియోజకవర్గాల శాసనసభ్యులు, ఎంపీ, ఇన్చార్జి మంత్రి, నైతిక బాధ్యత వహించాలని, వియంసి కి రాష్ట్రం నుండి నిధులు తెప్పించాలని విజయవాడ నగర ప్రజలకు ధీటైన పాలన కోసం చర్యలు చేపట్టాలని సీపీఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఆందోళనకు ప్రజలను సమాయత్తం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

సైనికుల్లా పనిచేయాలి

నాయకులకు అవగాహన కలిగి ఉండాలని పుస్తకాల ద్వారా కమ్యూనిజం నువ్వు తెలుసుకునే విధంగా పుస్తక పఠనం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, రత్నబాబు, మాదినేని సుధాకర్, అంబటి శ్రీనివాసరావు, మలిశెట్టి గోపి, నాగులు మేర, మరియదాసు, రాజేష్, అంకమయ్య, బసవయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను వంచించిన బడ్జెట్

ప్రకటించి, రాబోయే విద్యా సంవత్సరానికి కలిపి రూ.25 వేల కోట్లు రావాల్సి ఉండగా కేవలం రూ.9,400 కోట్లు మాత్రమే కేటాయించటంతో ప్రభుత్వం చేతులెత్తేసినట్లు కాదా..? దీపం లబ్ధి దారులలో కోటి 55 లక్షల మంది ఉండగా, 90 లక్షలకు కుదించటం, రూ. 40వేల కోట్లను రూ.2601 కోట్లకు తగ్గించటాన్ని చూస్తే వెలుగునివ్వని దీపం పథకం కాదా...? డ్వాక్రా మహిళలకు రూ. 10 లక్షల వరకు సున్నా వడ్డీకి రుణాలు ఇస్తామని ప్రకటించి నిధులు కేటాయించకపోవడం మహిళలను చిన్నచూపు చూడటం కాదా...? అని పలు ప్రశ్నలను సంధించారు. మహిళా ఆగ్రహానికి గురి కావద్దని ప్రభుత్వానికి సూచించారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలన్నీటికీ బడ్జెట్ లో నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మహిళలకు అండగా ఉండి పోరాటం చేస్తుందని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.ఈ సమావేశంలో ఎన్ టిఆర్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ దుర్గా కోటేశ్వరి, నగర కమిటీ సభ్యులు డీ సీతారావమ్మ, దుర్గాసి రమణమ్మ, తమ్మిన దుర్గ, అండమాని నాగమణి, దర్శనం పుష్పవతి, మూలి ఇందిర, చింతాడ పార్వతి, బి శాంత, డివిజన్ బాధ్యులు వేలంగణి రాని, బుజ్జి, సిహెచ్ కుమారి, రేగాని తిమ్మమ్మ, అప్పాయమ్మ, లత, యల్లాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి, యుక్తిని చాటిచెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలను విజయవంతానికి గ్రామీణాభివృద్ధి పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల వారీగా మహిళా కేంద్రీకృత కార్యక్రమాల నిర్వహణకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో పారిశ్రామికవేత్తలుగా రాణిస్తున్న మహిళలతో స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పథంలో నడుస్తున్న స్వయం సహాయక సంఘాలు, వాటి సభ్యులను గుర్తించాలన్నారు. పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ యోజన వంటి ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాల ద్వారా రుణాల మంజూరు పత్రాలు అందించేత, బ్యాంకు లింకేజీ రుణాలు, ఉన్నతి, లఖపతి దీదీ ఆర్థిక సహాయ పంపిణీ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. మహిళా సాధికారతను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే గ్రౌండింగ్ అయిన యూనిట్లు ప్రగతి పథంలో పయనించే మార్గనిర్దేశం అవసరమన్నారు. అత్యంత ప్రాధాన్యమైన మహిళల భద్రతకు వినూత్న కార్యక్రమాల అమలుకు చొరవతీసుకోవటంతో పాటు స్వీయ రక్షణపై మహిళలకు అవగాహన కార్యక్రమాలపైనా దృష్టిసారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, యూసీడీ పీవో వెంకటరత్నం, డీఎంహెచ్‌వో డా.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, ఎల్‌డీఎం ప్రియాంక, డీఐపీఆర్‌వో సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు 7,403 ఓట్లు వచ్చాయి. దీంతో మూడో రౌండ్ ముగిసేసరికి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ 30,065ఓట్ల మెజార్టీతో దూసుకుపోతున్నారు. మొదటి రౌండ్‌లో ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు, మూడో రౌండ్‌లో 16,722 చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710, మూడో రౌండ్‌లో 7403 చొప్పున ఓట్లు సాధించారు. మూడు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి 30,065 ఓట్ల మెజార్టీతో దూసుకెళుతున్నారు. తొమ్మిది రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు.

బాల్య వివాహ రహిత సమాజం కోసం

సమష్టి కృషి : కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర - విజయవాడ (కృష్ణలంక) : బాల్య వివాహ రహిత సమాజం కోసం సమష్టిగా కృషిచేయా ల్సిన అవసరముందని, బాల్య వివాహాల దుష్పరిణామాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు.ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా విజయవాడ సివిల్ కోర్టు సమీపంలోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, చిల్డ్రన్ హోం ప్రాంగణంలో బాల్య వివాహాల నిర్మూలనపై నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సిగ్నేచర్ క్యాంపెయిన్‌ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహం అనేది ఓ సాంఘిక దురాచారమని, అది బాలికలను విద్య, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలిగించడమే కాకుండా బంగారు భవిష్యత్తును దూరం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వీలైనంత మేర ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహాలను అడ్డుకునేందుకు చేసిన చట్టాలు, ప్రభుత్వాలు అమలుచేస్తున్న కార్యక్రమాలు, విధానాల పటిష్ట అమల్లో మహిళాభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్యం, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.

ఘనంగా యాసం చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - అవనిగడ్డ : కులమతాలకు అతీతంగా అన్నివర్గాలవారిని అక్కున చేర్చుకునే నాయకుడు యాసం చిట్టిబాబు అని శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టి బాబు జన్మదిన వేడుకలు అంబరాన్నంటేలా ఆదివారం రాత్రి జరిగాయి. ఈ సందర్భంగా పలువురు చిట్టిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 7 వవార్డులోని క్లబ్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిధిగా ఎమ్ఎల్ఏ బుద్ధ ప్రసాద్ పాల్గొని చిట్టిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవనిగడ్డ యువతకు దశ, దిశా నిర్దేశం చేసి ధైర్యం నింపిన నాయకుడు చిట్టిబాబు అన్నారు. రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ చిట్టిబాబు ఎవరినైనా అన్న, తమ్ము డు, బాబాయ్, అక్క, వదిన, చెల్లి అంటూ మంచి మనసుతో పలకరించే వ్యక్తిత్వం ఉన్న మంచి వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేనపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ ,కోడూరు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, అశ్వరావుపాలెం సర్పంచ్ పిఎన్‌వి లంకమ్మ ప్రసాద్ నియోజకవర్గంలోని ఆరుమండలాల నుండి కూటమి నేతలు భారీగా తరలివచ్చి చిట్టిబాబును సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

In The Court at The Civil Judge Junior Division At Mylavaram
O.S.No. 26/15 In I.A. No. 1399/18
I.A. No. 1400/18

Between :
Sarkaparapu Venkateswara Rao
And
R1 : Shaik Hussain,
S/o Imam Saheb
Ramalingeswaraopet,
Saida Developers, Consultant
Vijayawada, N.T.R. District

పై నెంబరు గల దావా డిస్మిస్ ఫర్ డిఫాల్ట్ అయినందున O.S.No. 26/15 గల దావాని Re Open చేయమని రెస్టొరేషన్ చేయమని I.A. No. 1399/18, I.A. No. 1400/18 గల పిటీషన్లు వేయగా ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టువారు ది.21-03-2025న వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని మీ తరపు అడ్వకేట్ ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్టప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : ది.21-03-2025

ORSU SREENIVASA RAO
Advocate,
Ramakrishna Colony
Mylavaram- 521 230 NTR Dist
Cell : 9848578996, 9550088139

గ్రామ పంచాయితీ కార్యాలయము, గుడిమెట్ల

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.ఎ/04/2025 తేదీ: 04-02-2025

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **గుడిమెట్ల** గ్రామపంచాయితీ పరిధిలో **2025-2026** సంవత్సరమునకు అనగా **ది.01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు** కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **7-3-2025న 11.00గంటల వరకు** పంచాయితీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 2.00గం.లకు** హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు, షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	తాగునీటి సరఫరా - 01	2025-2026	2000/-
2.	పారిశుధ్య నిర్వహణ - 01	2025-2026	
3.	ఎలక్ట్రీషియన్ - 01	2025-2026	

సం/- ఎ. చిన్న సైదమ్మ, సర్పంచ్, గుడిమెట్ల
సం/- బి.వెంకటేశ్వర్లు, పంచాయతి కార్యదర్శి, గుడిమెట్ల

గ్రామ పంచాయితీ కార్యాలయము, చింతలపాడు

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.ఎ/04/2025 తేదీ: 04-02-2025

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **చింతలపాడు** గ్రామపంచాయితీ పరిధిలో **2025-2026** సంవత్సరమునకు అనగా **ది.01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు** కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **7-3-2025న 11.00గంటల వరకు** పంచాయితీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 2.00గం.లకు** హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు, షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ - 04	1-4-2025 నుండి	2000/-
2.	తాగునీటి సరఫరా - 01	31-3-2026 వరకు	
3.	ఎలక్ట్రీషియన్ - 01		

సం/- ఎస్ కె. ఖాశిం, సర్పంచ్, చింతలపాడు
సం/- మాలంపాటి శివనాగేంద్రమ్మ, గ్రేడ్-2, పంచాయతి కార్యదర్శి, చింతలపాడు

గ్రామ పంచాయితీ కార్యాలయము, వెలదికొత్తపాలెం

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.ఎ/04/2025 తేదీ: 04-02-2025

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **వెలదికొత్తపాలెం** గ్రామపంచాయితీ పరిధిలో **2025-2026** సంవత్సరమునకు అనగా **ది.01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు** కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **7-3-2025న 11.00గంటల వరకు** పంచాయితీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 2.00గం.లకు** హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు, షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ - 01	1-4-2025 నుండి	2000/-
2.	ఎలక్ట్రీషియన్ - 01	31-3-2026 వరకు	

సం/- సి.హెచ్.శ్రీలత, సర్పంచ్, వెలదికొత్తపాలెం
సం/- బి.కిరణ్మయి, గ్రేడ్-4, పంచాయతి కార్యదర్శి, వెలదికొత్తపాలెం

మొవ్వ సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణ సస్పెన్షన్

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత నెలలో ఎనీవేర్ రిజిస్ట్రేషన్ పద్ధతిన రాజధాని ప్రాంతంలోని అక్రమ రిజిస్ట్రేషన్‌పై అధి కారులు చర్యలు తీసుకున్నారు. గత నెల 20వతేదీన మొవ్వ కార్యాలయంలో నిర్వ హించిన అక్రమ రిజిస్ట్రేషన్ పై దృష్టి సారించి స్పందించిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (డి ఐ జి) ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ రవీంద్రనాథ్ సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది సెప్టెంబరు 27వ తారీఖున మొవ్వ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ కేవలం ఐదు నెలలు మాత్రమే కొనసాగారు. సస్పెండ్ అయిన స్థానంలో ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా సీనియర్ అసిస్టెంట్ ఎన్ గణేష్ బాబును నియమిస్తూ జిల్లా రిజిస్టర్ ఆదేశాలు జారీ చేయటంతో బాధ్యతలు చేపట్టారు.

వైసీపీ సభ్యులకు పనిచేయవద్దనటం ముఖ్యమంత్రికి తగదు

విశాలాంధ్ర - పామర్రు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లకు ఎటువంటి పనులు చెయ్యవద్దని, చేస్తే వారికి పాలు పోసి పెంచినట్లు అవుతుం దని అనడం ఈ ప్రజాస్వా మ్యంలో సరైన పద్ధతి కాదని, 2019లో జగన్మోహన్ రెడ్డి గెలిచిన తర్వాత రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని పథకాలు అంద జేయాలని కోరడంతో గత వైసిపి ప్రభుత్వంలో అందరూ లబ్ధిపొందారని పేర్కొ న్నారు. సాధ్యం కాని హామీలు అమలు చెయ్యడంలో విఫలమై, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి ఇలాంటి మాటలు మాట్లాడితే త్వరలోనే మీకు ప్రజలు సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిలో పామర్రు టౌన్ వైసీపీ నాయకులు వైస్ ఎంపిపి ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు తాడిశెట్టి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు చిన్నా, అజ్మతుల్లా, వెంకటరెడ్డి, ఆనంద్‌బాబు, అర్జున్‌రావు పాల్గొన్నారు

ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఎమ్మెల్యేకు స్వాగతం

విశాలాంధ్ర - పెదపారుపూడి : ఆస్ట్రే లియా పర్యటన నిర్విరామంగా ముగించుకుని ఆంధ్రకు విచ్చేసిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాకు తన అభిమానులు ఆదివారం రాత్రి గన్నవరం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు. ఎంఆఎఫ్ ఉమ్మడి కృష్ణ జిల్లా సీని యర్ నాయకుడు రావెళ్ల వరుణ కుమార్, అరుంధతి బంధు సంక్షేమ సేవా మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావు, నాయ కులు కొల్లూరు నాగ రాజు, మంద నాగరాజు, మర్ల రత్నాకర్ పాల్గొన్నారు.

విద్యార్థిని కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: మెదడువాపు వ్యాధికి గురైన తమ సహ చర విద్యార్థిని వైద్యఖర్చు లకు విద్యార్థులు ఆర్థిక సాయం అందించే దుకు ముందుకు రాగా, పాఠశాల యాజమాన్యం మరికొంత మొత్తం సాయంగా అందజే శారు. స్థానిక వికాస్ టెక్నో పాఠశాలకు చెందిన బెల్లపు ఐశ్వర్య అనే విద్యార్థినికి మెదడువాపు వ్యాధికి గురయ్యింది. విజయవాడలో ఆమె చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న సహచర విద్యార్థులంతా తమవంతు సాయంగా కొంత మొత్తం విరాళాన్ని పోగు చేసి, యాజమాన్యం ద్వారా అందించే ప్రయత్నం చేశారు. ఈ మొత్తానికి వికాస్ విద్యాసంస్థల చైర్మన్ ఎన్.నర్సిరెడ్డి, డైరెక్టర్ వేమనకుమారి మరికొంత మొత్తం కలిపి ప్రిన్సిపల్ ఆర్.గోపి, ఉపాధ్యాయుల ద్వారా రూ.80వేలను విద్యార్థిని తల్లి ప్రవల్లికకు అందజేశారు.

గుడివాడ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి

ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలి

అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడలో నియోజకవర్గంలో రోడ్ల అభి వృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమా వేశా ల్లో అయన మాట్లాడుతూ గుడివాడలో రోడ్ల సమస్యను ప్రత్యేకంగా గుర్తించాలనీ శాసనసభ వేదిక గా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. రాష్ట్రంలో గుంతలు లేని రహదారుల కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇప్పటికే వేలాది కిలోమీటర్లు మేర రోడ్లపై గుంతలు పూడ్చారు. గత కొన్ని సంవత్స రాలుగా రోడ్ల అభివృద్ధి లేకపోవడంతో గుడివాడ నియోజకవర్గంలో సమస్య తీవ్రంగా ఉందన్నారు. అనేక ప్రాంతాల్లో ప్రధాన రహదారులు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. ప్రధానంగా గుడివాడ బైపాస్ రోడ్డు, గుడివాడ - పోలుకొండ, పోలుకొండ - ఇలపర్రు, గుడ్లవల్లేరు - ముదినేపల్లి, సిద్ధాంతం - పెద్ద ఎడ్లగాడి, పెంజెంద్ర, తట్టివర్రు రోడ్ల అభివృద్ధికి నిధుల కేటాయించాలని అన్నారు.

స్మశానభూమిని సర్వే చేయాలని వినతి

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలోని వీరేశలింగం స్మశానవాటిక స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేయాలని సమాచారహక్కు చట్టం ప్రచారవేదిక జిల్లా కమిటీ కార్యదర్శి నిగామాను సూరిబాబు, సభ్యులు వీరమల్ల రాంబాబు సోమవారం అధికారులకు వినతిపత్రం అందజే శారు. వీరేశలింగం చెరువు వాగు పోరంబోకుగా 422వ సర్వే నెంబరులో ఉన్న భూమిని గ్రామంలోని హిందువులు స్మశానవాటికగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ భూమిలో కొంత భాగంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాలు, మరికొంత భూమి స్మశానవాటికగా, సుమారు మరో ఎకరం భూమి ప్రైవేటు పట్టా దారులకు చెందినదిగా ఉన్నాయన్నారు. ప్రభుత్వానికి చెందిన భూమిని కొందరు ఆక్రమించి, అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వెంటనే సదరు భూమి మొత్తం సర్వే చేసి, ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించాలని ఆయన తన వినతిపత్రంలో కోరారు.

ఆంధ్ర రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం

అధ్యక్షులుగా అక్కుమహంతి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - పెదన : విశాఖ పట్నంలోని డాబా గార్డెన్స్ పరిధిలోని ప్రేమ సమాజం మీటింగ్ హాల్ వద్ద ఎన్నికల అధికారి పి రామచంద్రరావు , కమిటీ మెంబర్ ఎన్వీవస్ శర్మ ,ఎన్ వెంకటేశ్వరరావు సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న శిష్ట కరణ కుటుంబీకులతో, జిల్లాల వారీగా ఓటు హక్కును కల్పించి ఎన్నికల ద్వార నూతన అధ్యక్షు లను, కార్యవర్గ సభ్యులను ఎన్నుకు న్నారు. అధ్యక్షులు అక్కుమహంతి నాగేశ్వర రావు(రాజా) మచిలీపట్నం ప్రధాన కార్యదర్శి ఎం. గౌరీ శంకర్, విజయనగరం కోశాధికారి బి రాధాకుమారి, విశాఖ పట్నం, మిగిలిన ఉపాధ్యక్ష , కార్యవర్గ సభ్యులు కొంత మంది నామినేషన్ దాఖలు చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వారికి ఎన్నిక తప్పని సరిగా నిర్వహిం చాల్సి వచ్చింది. ఈ ఎన్నికల నిర్వహణలో అత్యధిక మెజారిటీ రాజా వారికి గౌరీ శంకర్ వారికి కౌంటింగ్ అనంతరం ఎక్కువ ఓట్లు రావటం వలన విజయం వరించింది. ఎన్నిక అనంతరం అధ్యక్ష సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందించి ఎన్నికల అధికారి వారు నూతన పాలకవర్గ సభ్యు లతో ప్రమాణ స్వీకారం చేయించి ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ వీణం,సెక్రటరీ బందారులంక నాంచారావు,కోశాధికారి వేణు స్వామి, వీణం అయ్యప్ప, బందారులంక అయ్యప్ప, రౌతుల కనకయ్య,పట్టిసపు పవన్ కళ్యాణ్, జిల్లాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

విశాలాంధ్ర - ఉయ్యూరు : అక్రమ కేసులకు భయపడేది లేదని కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని వైఎస్ ఆర్సిపి పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ దేవా భక్తుని చక్రవర్తి భరోసా ఇచ్చారు. ఉయ్యూరు మం డలం చినఓగిరాల మాజీ ఎంపీటీసీ పార్టీ నాయకు రాలు పాలడుగు శివ జ్యోతిపై ఉన్న కేసు నేపథ్యం లో పార్టీ నాయకులు, కార్యకర్త లతో కలిసి సోమ వారం రూరల్ స్టేషన్‌కు వచ్చారు. ఈ సంద ర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు తప్పుడు కేసులు బనాయించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండదండగా నిలుస్తుందని అభయమిచ్చారు. రానున్న కాలంలో ఆ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం పార్టీ మహిళా నాయకు రాలు పై బనాయించిన కేసుకు సంబంధించిన బెయిల్ పత్రాలను ఉయ్యూరు రూరల్ ఎస్సై సురేష్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనేపూడి సాంబశివరావు పాలడుగు సుబ్బారావు మత్తే ఉదయభాను, పట్టణ కమిటీ అధ్యక్షులు షేక్ అభూ కలాం, అబ్దుల్ సద్దాం , సలీం జంపాన కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేలైనుకు భూముల పరిశీలన

విశాలాంధ్ర - వీరులపాడు : ఎర్రుపాలెం నుండి నంబూరు వరకు ఏర్పాటు చేయుచున్న రైల్వేలైనుకు సంబంధించిన మండల పరిధిలోని భూముల పెగ్‌మార్క్‌ను సోమవారం నందిగామ రెవెన్యూ డివిజన్ అధికారి బాలకృష్ణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దాపురం గ్రామానికి చెందిన భూములను ఆర్డీ వో పరిశీలించారు . ఈ కార్యక్రమంలో వీరులపాడు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంధ్య, తహాల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - పెదపారుపూడి : మండలంలోని వ్యవసాయ భూమి కలి గిన ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయరావు సోమవారం అన్నారు. ఈ విషయమై ఏవో మాట్లాడుతూ ఇప్పటివరకు 60 శాతం సొంత భూమి కలిగిన రైతులు నమోదు చేయించుకున్నారని, మిగిలిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్రంలో త్వరపడి నమోదు చేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. నమోదు చేయించుకున్న వెంటనే 11 సంఖ్యల ఐడి నెంబర్ వస్తుందని, ఆ ఐడి ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు పొందటానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

సరికొత్త డిజైన్, మాన్స్టర్ పనితీరుతో సామ్‌సంగ్ గెలాక్సీ ఎం16 5జీ, గెలాక్సీ ఎం06 5జీ

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, పలు విభాగాలలో అత్యున్నత ఫీచర్లతో రెండు మాన్స్టర్ పరికరాలైన గెలాక్సీ ఎం16 5జీ, గెలాక్సీ ఎం06 5జీలను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. అత్యంత ప్రజాదరణ పొందిన గెలాక్సీ ఎం సిరీస్‌కు తాజా చేర్పులు శైలి, అత్యాధునిక ఆవిష్కరణల యొక్క ఆకట్టుకునే కలయికను అందిస్తాయి. ఎం16 5జీ, గెలాక్సీ ఎం06 5జీ ఎం సిరీస్ యొక్క జంట వారసత్వాలు మాన్స్టర్ ఆవిష్కరణలు, పనితీరుతో వస్తాయని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ జనరల్ మేనేజర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.

పాఠశాలల్లో వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో సిద్ధార్థ, శ్రీప్రజ్ఞ పాఠశాలల్లో ఆదివారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యాసంస్థల ప్రగతి నివేదిక తల్లిదండ్రులకు వివరించి, విద్యార్థుల భవితవ్యాన్ని మెరుగుపరిచే దిశగా రానున్న కాలంలో చేపట్టనున్న పలు చర్యలను వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. సిద్ధార్థ పాఠశాల డైరెక్టర్లు మేడా శ్రీహర్ష, దీప్తి, శ్రీప్రజ్ఞ కరస్పాండెంట్ కె.రామ్మోహన్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర మంగళవారం 04 మార్చి । 2025

బార్బీక్యూలో ఫుడ్ ఫెస్టివల్

- మటన్ రుచుల విందు 'లజీజ్-ఈ-గోశ్త్'
- ఏప్రిల్ 6 వరకు నిర్వహణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మటన్ ప్రియుల జిహ్వా చాపల్యాన్ని తీర్చేందుకు బార్బీక్యూ నేషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 'లజీజ్-ఈ-గోశ్త్' పేరుతో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించామని బార్బీక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ సీడీవో మాన్సూర్ మెమోన్, ఆంధ్ర హెడ్ నరేష్ నాయుడు తెలిపారు. సోమవారం విజయవాడ బందరు రోడ్డులోని ఎల్‌ఈపీఎల్ సెంట్రల్ మాల్‌లోని బర్భిక్యూ నేషన్‌లో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫుడ్ ఫెస్టివల్ మార్చి 3 నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఈ విందులో మటన్ ప్రియులకు అరుదైన వంటకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విందు మటన్ మారగ్ సూప్తో ప్రారంభమవుతుందన్నారు. స్టార్టర్స్‌లో ఖీమా కలేజి, మటన్ ఖీమా పావ్, గలౌటీ కబాబ్, మటన్ శేఖావతి సీఖ్, మటన్ రాన్ వంటి స్పెషల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విందును అత్యంత మధురంగా ముగించేందుకు ఫ్రూట్ కస్టర్డ్ (పాలు, కస్టర్డ్ పౌడర్, తాజా పండ్లతో చేసిన క్రీమీ డెజర్ట్), షీర్ ఖుర్మా (తాజా పాలతో, సేమియాతో తయారైన సంప్రదాయ స్వీట్) వంటి రుచికరమైన మిఠాయిలు కలవన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన కేసర పిస్తా కుల్ఫీ, హనీ ఆల్మండ్ అండ్ డేట్స్ కుల్ఫీ వంటి కుల్ఫీలు ఈ విందుకు మరింత విశిష్టతను ఇస్తాయన్నారు. బార్బీక్యూ నేషన్ ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ.. రెస్టారెంట్ మంత్రముగ్ధంగా అలంకరించబడిందన్నారు. ఈ ఫెస్టివల్ అనుభూతిని పెంచేందుకు థీమ్‌కు అనుగుణంగా వేషధారణలో ఉన్న సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వినోద కార్యక్రమాలు కూడా భోజన అనుభూతిని మరింత ఆనందదాయకంగా మార్చుతాయని తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ ద్వారా అతిథులకు విభిన్నమైన, తాజాదనంతో కూడిన డైనింగ్ అనుభూతిని అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. మా ప్రత్యేక వంటకాలను కొనసాగిస్తూ మటన్ ప్రియులకు ఓ కొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మరిన్ని వివరాలు, రిజర్వేషన్ కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

ఆమె కోసం... అందరూ

- కేబీఎన్ లో ఘనంగా మహిళా వారోత్సవం
- కాన్వాస్ ఆఫ్ ఛేంజ్ పేరుతో వినూత్న ప్రయోగం

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): మహిళా సాధికారత... మానవ సాధికారత ఆదిశక్తికి మరో రూపం మహిళ... మహిళ లేని లోకం వెన్నెల లేని రాత్రి... అంటూ వందలాది విద్యార్థినులు, మహిళలు ఒక్కటై నినాదాలు చేసారు. కేబీఎన్ కళాశాల యూజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యాన సోమవారం కళాశాలలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 'కాన్వాస్ ఆఫ్ చేంజ్' పేరుతో ఓ వినూత్న ప్రయోగానికి కళాశాల శ్రీకారం చుట్టింది. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యానర్ మీద మహిళా అధ్యా పకులు, విద్యార్థినులు మహిళా సాధికారత గురించి నినాదాలు, తమ ఆలోచ నలు రాసారు. సృష్టి కర్త బ్రహ్మను సృష్టించింది కూడా మహిళే, మహిళ వంటింటి కుందేలు కాదు విజ్ఞాన దేవత అంటూ పలువురు విద్యార్థినులు రాసిన నినాదాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలోనూ మహిళ పాత్ర తప్పనిసరిగా ఉంటుందన్నారు. వేదకాలం నుంచి మహిళల్ని గౌరవించి, వారికి అన్నిటా అగ్రస్థానం ఇచ్చిన మన సనాత సంస్కృతి నేటి తరం గుర్తించాలన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ మహిళని గౌరవించడం, వారికి అండగా నిలబడటం ప్రతి పురుషుడి ప్రాథమిక బాధ్యత అన్నారు. తమ విద్యా సంస్థల్లో మూడువేల మందికి పైగా విద్యార్థినులు చదువుతున్నారని, వారందరి పట్లా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ఉమెన్ స్టడీ స్ సెంటర్ సమన్వయకర్త శ్రీదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళా సాధికారత, మహిళా వికాసం లక్ష్యాలుగా వారోత్సవాలు నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, ఉమెన్ స్టడీస్‌సెంటర్ సభ్యులు వనమాదేవి, జి.సీతారత్నం,స్వాతి పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా పని చేయండి

- ప్రొబేషనరీ ఎస్ఐలకు సీపీ సూచన

విశాలాంధ్ర - విజయవాడ క్రైం: విధి నిర్వహణలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా, క్రమ శిక్షణ, నిజాయితీ, పారదర్శకత జవాబాదారీతనం పాటిస్తూ పని చేయాలని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు ప్రొటేషనరీ ఎస్ఐలకు సూచించారు. పోలీస్ శిక్షణ పూర్తి చేసుకున్న 56 మందిని ఎన్టీఆర్ జిల్లాకు కేటాయించారు. సోమవారం నూతన ప్రొబేషనరీ ఎస్ఐలు సీపీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజశేఖర బాబు మాట్లాడుతూ పోలీస్‌శాఖలో అడుగుపెడుతున్న ప్రొబేషనరీ ఎస్ఐలకు అభినం దనలు తెలియజేశారు. బాధితులకు న్యాయం, ముద్దాయిలకు శిక్షలు కల్పించేలా పని చేయాలని సూచించారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని అన్నారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదులను అప్లోడ్ చేసే విధానం, ఎఫ్ఐఆర్, దర్యాప్తుకు సంబంధించిన రికార్డులను రాయడం గురించి క్షణ్ణంగా తెలుసుకోవాలని చెప్పారు. కేసులను ఏవిధంగా చేధించాలని, సీసీటీఎన్ఎస్, డ్రోన్స్‌ను ఉపయోగించడం, క్లౌడ్ పెట్రోలింగ్, సీసీ కెమెరాలను ఉపయోగం, ఆస్త్రం యాప్, ఈ పహారా బీట్, ఎన్‌డీపీఎస్ కేసుల్లో చేయాల్సిన విధులు, కేసు డైరీ రాయడం, నేర స్థలాన్ని పరిశోధనా, బందోబస్తు, పోలీస్ స్టేషన్ నిర్వహణ, వివిధ క్రైమ్ రికార్డ్స్‌లను మొదలగు అంశాలపై నేర్చుకోవాలన్నారు. అనుమానం వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈకార్యక్ర మంలో డీసీపీ గౌతమిషాలి, తిరుమల్లేశ్వరరెడ్డి, కేజీవి.సరిత, ఏబీటీఎస్ ఉదయ రాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్‌వీడీ. ప్రసాద్, ఏడీసీపీ గుణ్ణం రామ కృష్ణ, ఏఆర్.ఏసీపీ డి.ప్రసాద రావు, నూతన ప్రొబేషనరీ ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రీతికి న్యాయం జరగాలి

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : 2017లో అధికారంలో ఉన్న టిడిపి హయాంలో గిరి జన బాలిక సుగాలి ప్రీతి అత్యంత కిరాతకంగా, దారు ణంగా హత్యకు గురయితే ఇప్పటి వరకు ఆ కుటుం బానికి న్యాయం దక్కకపోవడం బాధాకరం అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు,హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ అవేదన వ్యక్తం చేశారు. సోమ వారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో న్యూ హెూప్ ఫౌండేషన్ వారు సుగాలి ప్రీతిపై రూపొందిం చిన ఒక పాట పోస్టర్ ను జడ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా అవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ 2017 ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ సుగాలి ప్రీతి హత్యపై కొన్ని వందల సార్లు మాట్లాడారని,ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఎన్నో మాట్లాడారని దుయ్యబట్టారు 2017లో హత్యకు గురైతే 2020లో వైసిపి ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించిందన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా విచారణ ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదన్నారు అగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కొన్ని వందల సార్లు సుగాలి ప్రీతి హత్యపై మాట్లాడిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చాక ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. జగన్ ప్రభుత్వం సుగాలి కుటుంబానికి ఉద్యోగం,5 ఎకరాలు పొలం ఇచ్చిందని తాను సుగాలి ప్రీతి కుటుం బం కోసం పోరాడా అన్నారు. న్యూ హెూప్ ఫౌండేషన్ రచించిన పాటతో ప్రతి ఒక్కరూ కదిలిరావా లని,ప్రీతి కుటుంబానికి న్యాయం జరగాలని కోరారు.న్యూ హెూప్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ మంచా నాగమల్లేశ్వరి, గాయకుడు రేజెండ్ల రాజేష్, సినీ మ్యూజిక్ డైరెక్టర్ నందన్ రాజు బొబ్బిలి మాట్లాడుతూ ఈనెల 8న మహిళా దినోత్సవం రోజున పాటను విడుదల చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో మహిళలు, యువతులపై జరుగుతున్న ఆకృత్యాలు,అఘాయిత్యాలు కలచి వేస్తున్నాయని అలాంటి ఆవేదనలో పుట్టుకొచ్చింది సుగాలి ప్రీతి పాట అన్నారు.ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జైభీమ్ రావు భారత్ పార్టీ ప్రధాన కార్యదర్శి పరసా సురేష్,తదితరులు పాల్గొన్నారు..

రేపు సామూహిక ఎలుకల నిర్మూలన

జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి డీఎంఎఫ్ విజయ కుమారి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): జిల్లాలోని 17 మండలాల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం ఈ నెల 5 వ తేదీన నిర్వహిస్తామని, సామూహిక పద్ధతిలో వరి పండించు 141 గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతు సోదరులు అందరూ సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశిం చారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చారంబర్ నుంచి కమిషనర్ సోమవారం వివిధ శాఖాధికారులు, సచివాలయ సిబ్బందితో టెలికాన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ శానిటేషన్, ప్లానింగ్, ఎమినిటీ సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని, ఎమినిటీస్ అందరూ సకాలంలో పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఒక సచివాలయం పరిధిలో ఏవిదమైన సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరించాలని, అధికారులు నిరంతరం వారిని పర్యవేక్షిస్తూ వారికి అవసర మైన సహకారాన్ని అందించాలన్నారు. ఫీల్డ్ లెవెల్‌లో ఉన్న ప్రతి చిన్న సమస్య ను క్షుణ్ణంగా గమనించి అధికారులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకుని పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.

అక్రమంగా మట్టి, బుసక తరలింపు

- రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ తోలకాలు
- ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకోని అధికారులు
- నాగాయలంక మండలంలో ఆగని తవ్వకాలు

విశాలాంధ్ర - అవనిగడ్డ : నియోజకవర్గంలో భారీగా బుసక, మట్టి త్రవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా రెవెన్యూ సిబ్బంది కనుసన్నలలోనే అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని ప్రజలు బహిరంగంగా పేర్కొంటున్నారు. నాగాయలంక మండలంలోని గణిపేశ్వరం, పుల్లయ్యగారి దిబ్బ, సంఘమేశ్వరం, ఉపకాలి ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు, ట్రిప్పర్లతో రాత్రి. పగలు తేడాలేకుండా అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నాయి. త్రవ్వకాల సమయంలో ఆయా గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసినా స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ అధికారులకు ఇప్పటికే అక్రమ తవ్వకాలను నిరోధించాలని చెప్పినప్పటికి ప్రయోజనం శూన్యం. నాగాయలంక మండలంతోపాటు అవనిగడ్డ మండలంలోని పాతయడ్లంక కృష్ణా నది సమీపం నుండి అక్రమ తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. గత సంవత్సరం అక్రమ తవ్వకం జరిగిన ప్రాంతాలను మైనింగ్ అధికారులు ఇటీవలే వచ్చి తనిఖీలు నిర్వహించారు. ఇంత జరుగు తున్నా త్రవ్వకాలు మాత్రం నిలువరించలేకపోతున్నారు. అక్రమ తవ్వకాలు చేసేవారు కూటమి ప్రభుత్వ నేతలతో పాటు ప్రతిపక్ష వైసిపినేతలు కూడా ఉన్నారు. వీరిఇరువురి కలయికతో అక్రమతవ్వ కాలకు అంతు లేకుండా పోతుంది. ఎన్నికల కోడ్ రాక ముందు వరకు గ్రామాలలోని సిసి రహదారుల అభి వృద్ధి పేరుతో ఇసుక, బుసక అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లింది. గత మూడు రోజుల నుండి నాగాయలంక మండలం సంఘమే శ్వరంలో అక్రమ మట్టిని కొండలు తల పించే విధంగా డంపింగ్ చేస్తున్నారు. ఇప్పటికైనా శాసనసభ్యుల చొరవతో అధికారులు అక్రమ మట్టి, బుస క తోలకం దారులను నివారిస్తారో లేదో వేచి చూడాలి.

జీవీపీలను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పురపాలక సంఘం 1వ డివిజన్‌లో జివిపిలను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పరిశీలించారు. ప్రజలను అక్కడి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులకు జివిపి ప్రాధాన్యతను తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ తమ ఇళ్ళ నుండి వచ్చే చెత్తను జివిపిలోనే వేయాలని ఆయన సూచించారు. పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ప్రతి ఒక్కరూ గమనించి పరిశుభ్రతను పాటించాలని చెప్పారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో మున్సిపాలిటీ వారికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు: గుంటూరు ఛానల్ పొడిగింపు కొరకు ఉద్యమకాలంలో మహిళలు, ఇతరులపై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సోమేశ్వరస్వామి కళ్యాణమండపం నందు సోమవారం నిర్వహించిన నల్లమడ రైతుసంఘం సమావేశంలో బడ్జెట్లో గుంటూరు, ఛానల్ పొడిగింపునకు 100 కోట్లు కేటాయింపునకు కృషి చేసిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కు నల్లమడ రైతు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రాజెక్టుకు అవసరమైన మిగతా 300 కోట్ల రూపాయలు కూడా త్వరతిగతిన మంజూరు చేయించి త్వరగా కాలువపనులు పూర్తి అయ్యేటట్లు వారు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లమడ రైతుసంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సురక్షిత గమ్యానికి హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: హెల్మెట్ లేకుండా రహదారులపై ప్రయాణాలు కొనసాగిస్తే జరిమానా లు తప్పవని నందిగామ రూరల్ సీఐ డి. చవాన్ హెచ్చరించారు. కంచికచర్ల మండలం కీసర గ్రామంలోని జాతీయ రహదారి కంచికచర్ల పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో నో హెల్మెట్...నో ఎంట్రీ ఫ్లెక్సీని నందిగామ రూరల్ సీఐ చవాన్, కంచికచర్ల ఎస్ఐ బోనగిరి రాజులు సోమవారం ఏర్పాటు చేశారు. హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోండి అనే స్లోగన్ తో ఫ్లెక్సీలను జాతీయ రహదారిపై ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కంచికచర్ల ఎస్సై బోనగిరి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారుల సొగసు చూడతరమా..!

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ సహా గ్రామీణ మండలంలో రోడ్లన్నీ సొగసు చూడతరమా అన్నట్లున్నాయి. దాచేపల్లి నుంచి ముత్యాలంపాడు, తంగెడ మీదుగా కృష్ణా నదీ వరకు వెళ్లే రోడ్డంతా ఛిద్రమైంది. కల్వర్టులు కూడా శిథిలమయ్యాయి. తంగెడకు సిమెంటు పరిశ్రమ రావడం, కృష్ణా నదిపై భారీ వంతెన నిర్మితమవడం తదితర కారణాలతో ఈ రోడ్డుపై ట్రాఫిక్ పూర్తిగా పెరిగింది. దానికి తోడు భారీ లోడు లారీల రాకపోకలు విపరీతంగా పెరిగాయి. తద్వారా ఆ రోడ్డంతా గుంతలమయమైంది. సిమెంటు పరిశ్రమల నుంచి వెళ్లే లారీల మూలంగానే ఈ పరిస్థితి. వాటి మేనేజ్‌మెంట్లు కూడా పట్టించు కోవడం లేదు. కనీసం గుంతలు పూడుద్దామనే ఆలోచన కూడా రాకపోవడం శోచ నీయం. ఈ రోడ్డు మీద వెళ్ళలేక తంగెడ ప్రయాణికులు సారంగపల్లి అగ్రహారం, మాదినపాడు మీదుగా దాచేపల్లి వస్తున్నారు. దాచేపల్లి నుంచి కారంపూడి వెళ్ళే మార్గంలో రోడ్డు దయనీయంగా ఉంది. గోతులకు

చిరునామాగా మారింది. దాచేపల్లి నుంచి కొత్తూరు, కాట్రపాడు, రామాపురం వెళ్ళే రోడ్ల పరిస్థితి అంతంత మాత్రమే. తుమ్మల చెరువు నుంచి పెదగార్లపాడు వెళ్ళే రోడ్డు పరిస్థితి కూడా అంతే ఉంది. జాతీయ రహదారి నుంచి శ్రీనివాస పురం వెళ్ళే మార్గం అంతా తారు రోడ్డు

దాచేపల్లి మండలంలో రోడ్లు అధ్వానం

కోసం ఎదురు చూస్తోంది. పొందుగల ఊర్లో ఉన్న జాతీయ రహదారి సగం నిర్మించి మిగతాదంతా వదిలేశారు. దాన్నుంచి స్థానికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేమంటే అధికారులు ఎప్పుడూ కారణాలు చెబుతున్నారే గానీ జనం పడే ఇబ్బందులను చూడడం లేదు. ప్రధాన రహదారులకు ఇరు వైపులా కూడా పెరిగిన చెట్లను తొలగించకపోతే ప్రమాదాలు ఇంకా పెరగనున్నాయి. గోతుల మయమైన ఈ రోడ్లపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు మృత్యువాతకు గురి కావడంతో పాటు ఎంతో మంది తీవ్ర గాయాలైన సంఘటనలు కోకొల్లలు. సంబంధిత జిల్లా పరిషత్, రహదారులు భవనాల శాఖల అధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయిలో వాటిని అభివృద్ధి చేయడం గానీ, లేకపోతే కనీసం మరమ్మతులు చేసినట్లయితే కొంత మేరకైనా సమస్య పరిష్కారం అవుతుంది. ఈ దిశగా అడుగులు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 కార్యక్రమాలు సోమవారం పలుచోట్ల ప్రారంభమయ్యాయి. ఐసిడిఎస్ ప్రాజెక్ట్, తెనాలి ఆధ్వర్యంలో తెనాలిలో పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. 31వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ డాక్టర్ ఎం.సునీత మాట్లాడుతూ ప్రజలు బాల్యవివాహాలను నిర్మూలించేందుకు కృషి చేయాలని మహిళలు ప్రత్యేకంగా బాధ్యత వహించాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రతి ఒక్కరూ ఈ రోజు నుండి 8వ తేదీ వరకు ఈ

కార్యక్రమాలు కొనసాగించాలని చెప్పారు. 18సంవత్సరాలు నిండకుండా అమ్మాయిలకు, 21వ సంవత్సరాలు నిండకుండా అబ్బాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్యవివాహాలు చేసిన వారు, వివాహానికి హాజరైన వారందరూ శిక్షార్హులని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను నిర్మూలిస్తామని సిగ్నేచర్ కాంపెయిన్ నిర్వహించి అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వై.నాగమణి, సెక్టార్ సూపర్వైజర్, అంగన్వాడి కార్యకర్తలు శాంతకుమారి, రాహేలు తదితరులు పాల్గొన్నారు.

మాధవరావు గౌడ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో సోమవారం టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును గౌడ్ కట్ చేశారు. పలువురు నాయకులు మాధవరావు గౌడ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మాధవరావు గౌడ్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూనే, బీసీలలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గౌడ్ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొంది, అభివృద్ధిలో ముందుకు వెళ్తూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్

మున్నంగి శివ శేషగిరిరావు, దేశం నాయకులు గోవాడ దుర్గారావు, జొన్నాదుల బాలకృష్ణ, మన్నెం రమేష్‌బాబు, అన్నం నాగబాబు, గోవాడ రవి, తాతా కోటయ్య, జొన్నాదుల వెంకట రామాంజనేయులు, జంజన వెంకట సుబ్బారావు తదితరులు గౌడ్‌ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

బంగారు ఆభరణాలు దొంగిలించారంటూ ఫిర్యాదు.. కేసు నమోదు

విశాలాంధ్ర-తాడికొండ: తన ఇంటిలో బంగారు ఆభరణాలు దొంగిలించారంటూ ఓ మహిళ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై ఎం.జోజి తెలిపిన వివరాల ప్రకారం రావెల గ్రామానికి చెందిన దగ్గు మల్లి సామ్రాజ్యం ఫిబ్రవరి 26న తన ఇంటిలో స్నానానికి వెళ్లగా ఇదే అదునుగా భావించిన ఓ గుర్తు తెలియని వ్యక్తి ఇంటి నుంచి పారిపోయాడని అలమర తెరిచి చూడగా రూ.1,60,000 విలువచేసే బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు గుర్తించామని సామ్రాజ్యం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై సోమవారం తెలిపారు.

కేసానుపల్లి దుకాణంలో చోరీ

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ మండలంలో కేసానుపల్లిలోని ఓ కిరాణా దుకాణంలో సోమవారం చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఆ దుకాణానికున్న పై భాగం రేకులు కోసి లోపలకు చొరబడ్డారు. అందులో ఉన్న రూ.5 వేల నగదుతో పాటు ఇతర వస్తువులను అపహరించారు. దాంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు దుకాణాదారుడు కాశయ్య తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర-అమరావతి : శ్రీబాల ఛాముండిక సమేత అమరేశ్వరస్వామి వారి దేవస్థానంలో సోమవారం శ్రీ అమరేశ్వర స్వామివారి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తుల ద్వార వచ్చిన హుండీల ద్వారా ఆదాయం రూ.44,50,755.00 వచ్చినట్లు దేవస్థానం సహాయ కమీషనర్, కార్య నిర్వహణాధికారి .కె.సునీల్.కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా హుండీల ద్వారా వచ్చిన ఆదాయం లెక్కింపుగా ప్రధాన హుండీల ద్వారా రూ.28,61,262, కళ్యాణము చదివింపుల ద్వారా రూ.1,707లు, 7 రోజులకు గాను టిక్కెట్ల ద్వారా..ఇతర సేవల ద్వారా రూ.15,87,786.00లు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. హుండీల లెక్కింపునకు ఇ.సత్యనారాయణ రెడ్డి, కార్య నిర్వహణాధికారి, పెదకూరపాడు గ్రూప్ టెంపుల్స్ వారి పర్యవేక్షణలో, దేవస్థానం సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, ధరణికోట, సిబ్బంది, తెనాలి సేవా సమితి, గుంటూరు సేవా సమితి వారు, అమరావతి పోలీస్ వారు, అర్చకులు, భక్తులు తదితరులు.లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వినికిడి సమస్య.. మానసిక ఎదుగుదలపై ప్రభావం

ఏపీ ఏఎస్ఎల్‌పీఏ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శిరీష

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వినికిడి సమస్యను నిర్లక్ష్యం చేస్తే చాలా ప్రమాదకరమని, అది మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని ఆంధ్రప్రదేశ్ ఆడియోలజిస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్ట్ అసోసియేషన్ (ఏపీ ఏఎస్ఎల్‌పీఏ)వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్.శిరీష అన్నారు. గుంటూరు కొత్తపేటలో ఉన్న స్నేహిల్ స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్, పాజిటివ్ రిహాబిలిటేషన్ సెంటర్, సంజయ్ హియరింగ్ క్లినిక్, అమరావతి స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్ల నందు ఈ నెల 8వ తేదీ వరకు ఉచిత వినికిడి పరీక్షలు-అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా సోమవారం లక్ష్మీపురంలో ఉన్న అన్నపూర్ణ 'డి' రాయల్ నందు అవగాహన సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆడియోలజిస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్ట్ అసోసియేషన్, ఇండియన్ స్పీచ్, లాంగ్వేజ్ అండ్ హియరింగ్ అసోసియేష

న్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష వినికిడి సమస్యలకు గల కారణాలను వివరించారు. అనంతరం డాక్టర్ శిరీష మాట్లాడుతూ ప్రాథమిక దశలో వినికిడి సమస్య గుర్తించిన వెంటనే సంబంధిత క్వాలిఫైడ్ ఆడియాలజిస్ట్ సంప్రదించి ట్రీట్మెంట్ తీసుకోవాలని సూచించారు. వినికిడి సమస్యలకు అర్హత కలిగిన రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆర్‌సీఐ) నందు రిజిస్టర్ అయిన వినికిడి మరియు మాట సంబంధిత వైద్య నిపుణుల్ని మాత్రమే సంప్రదించి హియరింగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమం ఏదైనా అక్కడ ఏర్పాటు చేసే డీజేల వల్ల.. హెడ్ సెట్ ఎక్కువ సేపు పెట్టుకుని వినటం వలన నేడు ఎక్కువ మంది వినికిడి సమస్యలతో బాధపడుతున్నారన్నారు. గుంటూరులో నేడు అర్హత లేని వినికిడి సంబంధిత వైద్యులు ఎన్నో స్పీచ్‌థెరపీ సెంటర్లను నిర్వహిస్తున్నారని, సెంటర్లను నిర్వహించడమే కాకుండా వినికిడి సమస్యలతో తమ వద్దకు వస్తున్న పేషంట్ల వద్ద నుంచి ఫీజుల రూపంలో అధిక మొత్తంలో డబ్బులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పేషెంట్లు ఎంతో నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో ఏపీ ఎఎస్ఎల్ పీఏ కోశాధికారి సీహెచ్.సుజిత, ఆడియాలజిస్టులు పి.లావణ్య, బి.కిష్టోఫర్, రవితేజ, నిస్సి, ఏంజెల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-ఈపూరు: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన దుబాయ్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న పులుకూరి గోపీచంద్ (26) పొలం వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా పొనుగోటి వారి పొలం వెళ్లే రోడ్డులో తిరుపతమ్మ గుడి వద్ద ఆటో ఢీ కొనడంతో కింద పడిపోయాడు. వెంటనే అతనిని గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనా స్థలాన్ని ఈపూరు ఎస్సై ఉమామహేశ్వరరావు సందర్శించి వివరాలు సేకరించి మృతదేహాన్ని వినుకొండ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రచార సమితి సేవకుడుగా అన్నం సైదులు

విశాలాంధ్ర-దాచేపల్లి: శ్రీతిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ప్రచార సమితి రాష్ట్ర ప్రచార సేవకునిగా దాచేపల్లికి చెందిన అన్నం సైదులు గురుస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తోకా కృష్ణ స్వామి తనను నియమించినట్లు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమ్మ వారి మాల ధారణను పెంపొందించడంలో తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల 20వ తారీకు వరకు జరిగే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు లో భాగంగా సోమవారం నిర్వహించిన పరీక్షలకు మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 142 మందివిద్యార్థులకు139 మందిహాజరవగాముగ్గురు గైర్హాజరైనారు. తెలుగు, హిందీ, జనరల్ ఫౌండేషన్ కోర్స్ రెండవ పేపర్ పరీక్షల సందర్భంగాసిట్టింగ్ స్క్వాడ్ అధికారులైన హరికృష్ణ, సాయికుమార్ పర్యవేక్షించారని సి.ఎస్. డి. సుధాకర్, డి.వో. జి గంగాధర్ తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట : యాగంటి

విశాలాంధ్ర-మాచర్ల: మహిళల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు అరుదైన గౌరవం టిడిపితోనే సాధ్యమన్నారు. నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పురుషులతో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు స్థానిక సంస్థలైన జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచుల స్థానాల్లో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కు కల్పించారని అన్నారు. అదేవిధంగా ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు 90 రోజులపాటు ప్రత్యేక శిక్షణ అందించి, 1లక్ష2వేల మంది మహిళలకు రూ.225 కోట్లతో కుట్టు మిషన్లు అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరేలా ఆయా కార్పొరేషన్ల ద్వారా కోట్లాది రూపాయల నిధులను కేటాయించి ఉపాధికి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తోపాటు, దీపం 2 పథకంలో భాగంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు గుర్తు చేశారు. చంద్రబాబు పాలనను ప్రజలు విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గంలో ఎన్నడూ జరగని అభివృద్ధి జరగనుందన్నారు. సమావేశంలో వంగేపరపు కోటేశ్వరరావు, తిక్కా కొండలు యాదవ్, దేవరశెట్టి బ్రహ్మం, గాజుల చిన్న ఆంజనేయులు, షేక్ మస్తాన్ ఉన్నారు.

సాయి సాధన చిట్ ఫండ్స్ మోసాలపై
లోతైన విచారణ చేపట్టాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఖాతాదారులను నమ్మించి సుమారు రూ.250 కోట్ల మేర మోసానికి పాల్పడిన సాయి సాధన చిట్ ఫండ్స్ పై రిజిస్ట్రేషన్స్ అండ్ విజిలెన్స్ ఆధ్వర్యంలో లోతైన విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు అన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ సాయి సాధన చిట్ ఫండ్స్ యజమాని పుల్లారావు కుటుంబ సభ్యులు ఉద్యోగులు, పెన్షనర్లు, వ్యాపారులు, పలువురు సామాన్య ప్రజల నుండి లక్షల్లో చిట్స్, డిపాజిట్స్ సేకరించి పరారయ్యారని దీంతో ఖాతాదారులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే చిట్ఫండ్ పై కేసులు నమోదయాయని, హోం మంత్రి, డీజీపీలకు ఖాతాదారులు స్వయంగా ఫిర్యాదులు చేశారని చిట్ ఫండ్ సంస్థ మోసాలపై లోతైన విచారణ చేసి ఖాతాదారులకు న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం పాలనలో జరిగిన చిట్ఫండ్ మోసాలు ఇంకా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే అరవింద్ బాబు అన్నారు.

ఆసుపత్రి అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల కృషి వెలకట్టలేనిది

జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల కృషి వెల కట్టలేనిదని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి కొనియాడారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు, గుంటూరు మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ అమర్నాథ్ గుంటూరు జీజీహెచ్ పీడియాట్రిక్ విభాగంలో గల సెమినార్ హాల్ ను వారి తండ్రి, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులైన డాక్టర్ బ్రహ్మానందం జ్ఞాపకార్థం రెనోవేషన్ చెయ్యించి హాల్ నందు వైద్య విద్యార్థుల సౌకర్యార్థం, భోధన నిమిత్తం స్మార్ట్‌బోర్డు, ప్రొజెక్టర్‌ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ వైద్య వృత్తిలో డాక్టర్ బ్రహ్మానందం కృషి ఎనలేనిదన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి డాక్టర్ బ్రహ్మానందంతో ఉన్న అనుభందాన్ని..వారు కళాశాలలో నేర్పిన పాఠాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ దేవకుమార్, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ జైపాల్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ శైలజ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆటల పోటీలు మహిళల్లో మనోధైర్యాన్ని నింపుతాయి: రాధారాణి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆటల పోటీలు మహిళా ఉద్యోగులలో మనోధైర్యం, మానసిక వికాసం, పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగజేస్తాయని గుంటూరు జిల్లా ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్ మహిళా విభాగం చైర్‌పర్సన్ ఎం.రాధారాణి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం ఎన్జీఓ హోలు నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధారాణి మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్గాలిగే శక్తి కలిగిన మహిళ గౌరవాన్ని కాపాడుతూ ప్రతి యేటా మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్ మహిళా విభాగం గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఈ నెల 4వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నెల 4న లెమన్ మరియు స్పూన్, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, బాల్ అండ్ బాస్కెట్ బాల్‌కు సంబంధించిన ఆటల పోటీలు, అలాగే 5న డాన్స్, సింగింగ్, ఒక నిమిషం తెలుగు మాట్లాడటం, ఫ్యాన్సీ డ్రస్ పోటీలు నిర్వహించబడతాయన్నారు. ఈ పోటీలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోని మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విజేతలకు ఈ నెల 8న ఉదయం 10 గంటలకు ఎన్జీఓ హోలు నందు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, కో-కన్వీనర్ శైలజ, కో-చైర్‌పర్సన్ వి.అంజలి, సిటీ చైర్‌పర్సన్ పి.లక్ష్మీప్రసన్న, జసింత, బి.విజయలక్ష్మి, జైనాబి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి: కంచర్ల

విశాలాంధ్ర-మంగళగిరి : విజ్ఞాన శాస్త్రాలన్నిటికీ మూల శాస్త్రం రసాయన శాస్త్రం అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉపకుల పతి ఆచార్య కంచర్ల గంగాధరరావు పేర్కొన్నారు. వర్సిటీలోని రసాయన శాస్త్ర విభాగంలో జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సులో తొలి రోజు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వర్తమాన కాలంలో మానవ వైద్యం నిమిత్తం ప్రయోగిస్తున్నటువంటి అనేక రకాల మందులు, ఎన్నో రకాల టీకాలు, ఔషధీకరణలో రసాయన శాస్త్రమే కీలక పాత్ర వహిస్తుందని తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయ రంగంలో పురుగు మందుల తయారీలో, ఎరువుల తయారీలో రసాయన శాస్త్రాన్ని అనుసరించే వాటి తయారీ జరుగుతుందని రసాయన శాస్త్ర ఆవశ్యకతను తెలియజేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైన మేరకు తగ్గించాలని సూచించారు. కీలక ఉపన్యాసకులుగా పాల్గొన్న టాంజానియాలోని దోదామ యూనివర్సిటీకి చెందిన ఆచార్య ఎస్‌బి నంబూరి రసాయన శాస్త్రం మానవ జీవన విధానంలో ఎలా సమ్మిళితం అయిందో వివరించారు. గ్రీన్ కెమిస్ట్రీ యొక్క ఆవశ్యకతను సోదాహరణంగా తెలియజేశారు. ఆచార్య ఎమ్.సుబ్బారావు సంచాలకులుగా నిర్వహించిన ఈ సదస్సులో ఆచార్య దిట్ట కవి రామచంద్రన్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఏఎన్‌యు తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, వర్సిటీ ఓఎస్‌డి ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్, సైన్స్ కళాశాల ప్రాచార్యులు ఆచార్య వీరయ్య, దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ఆచార్య ఎం.త్రిమూర్తిరావు, ఆచార్య ఆర్.శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఆచార్య పి. పద్మావతి, సివిఎస్ఆర్ ప్రోగ్రామర్ వెంకటరమణ, రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-ఈపూరు: మండలంలోని ప్రతి పాడి రైతు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముప్పాళ్ల గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు పశువుల నోరు, కాలిగిట్టల మధ్య పుండ్లు రావడం, 104 జ్వరం ఉండడం గాలికుంటు వ్యాధి లక్షణాలన్నారు. ఈ వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందని, అందుకే ముందస్తు చర్యల్లో భాగంగా పశువులకు నివారణ టీకాలు వేయించాలని కోరారు. గ్రామంలో సుమారు 250 పశువులకు టీకాలు వేశామని తెలిపారు.ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ డా. యం.సునీత, కె.నాగేశ్వరరావు, వెంకట్రావు, సాంబశివరావు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

డ్యూటీ బాండ్‌పై అవగాహన

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండలం పరిధిలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమ వారం దేశ్ అప్నాయెన్ సహయోగ్ ఫౌండేషన్ (డీఏఎస్ ఎఫ్) ద్వారా 6వ తరగతి విద్యార్థులకు ప్రారంభమైన 'యాక్టిజెన్ క్లబ్'తో సిటిజన్షిప్ అనే థీమ్‌లో 'డ్యూటీ బాండ్' అనే అంశం గురించి విద్యార్థులతో అనేక కృత్యాలు చేయించారు. ఈ యాక్టివిటీ ద్వారా విద్యార్థులు ఇంట్లోని బాధ్యతలను పంచుకోవడమే కాకుండా సమా జంలో వారి విధులను, బాధ్యతలను కూడా తెలుసుకు న్నారు. ఈ యాక్టివిటీలో వివిధ కృత్యాలు ద్వారా విద్యార్థులకు అవగాహన అయ్యేటట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి, పీసీ చైర్మన్ జి.పున్నారావు, ఈ ప్రక్రియ నిర్వహించిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సునీత, ఇతర ఉపాధ్యాయులు, ఆరవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ : విద్యార్థులు కంటి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చేలా తల్లితండ్రులు ఉపాధ్యాయులు తగు శ్రద్ధ తీసుకోవాలని ఎల్వీపీఈఐ వైద్యులు డాక్టర్ కృష్ణ ప్రియ సూచించారు. ఈ మేరకు విద్యార్థులు, వారి కంటి ఆరోగ్యం కి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై సోమవారం నగరంలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడి వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ విద్యా సంవత్సరం ముగుస్తున్న సమ యంలో, లక్షలాది మంది విద్యార్థులు తమ సంవత్సరాంత పరీక్షలు కి సిద్ధపడుతున్న సమయంలో కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. ఎక్కువ గంటలు చదువుతూ ఉండే ఈ సమయం ఆందోళన, ఒత్తిడితో కూడుకున్నదన్నారు. సుదీర్ఘమైన అధ్యయన సెషన్లతో పాటు డిజిటల్ అభ్యాసం, స్క్రీన్ సమయం ఫలితంగా విద్యార్థులు కంటి అలసట బారిన పడుతున్నారన్నారు. పొడి కళ్ళు, తలనొప్పులు, చెదిరిన చూపు, మైగ్రేన్ల వంటి లక్షణాలు సర్వసాధారణ సమస్యలవుతున్నాయన్నారు. పరీక్షకు తయారవుతున్న సమయంలో కంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికి సామ ర్థ్యాన్ని పెంచడానికి, సమగ్రమైన ఒక కంటి పరీక్ష చేయించుకోవడం, ప్రతి 20 నిమిషాలకు 20 అడుగుల దూరంలో ఉన్నదానిని 20 సెకన్ల పాటు చూడటం, తరచుగా రెప్పలు ఆర్పడం, వెన్నుముక సరైన భంగిమలో ఉంచడం, ఎయిర్ కండిషనింగ్ నేరుగా తగలకుండా జాగ్రత్త పడటం, శారీరిక శ్రమ నిద్రకు ప్రాధాన్యత ఇవ్వడం, తగినంత నీరు ఇతర, ద్రవాలు తీసుకోవడం వంటివి చేయాలని సూచించారు. దీంతో కంటి ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

విశాలాంధ్ర-నరసరావుపేట: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరి ష్కరించాలని కోరు తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ధనుంజయ్ గనోరేకు యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు నష్టం కలిగించే జీవో 279 ని రద్దు చేయాలని, ప్రవేట్ కంపెనీలకు పారిశుద్ధ్య సేవలను అప్పజెప్పి విధానాన్ని విడనాడాలని అన్నారు. గత ప్రభుత్వంలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఈనెల 11వ తేదీన చలో విజయవాడ కార్య క్రమాన్ని చేపడతామన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, దాసరి రాజు, జయరాజు,వరహాలు, వందనం, మల్లి, వెంకటేశ్వర్లు, ఎస్టీ బుచిన్న, జాను సైదా, ఉప్పల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

'వైద్య పరికరాల తయారీ-నియంత్రణ'పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భవిష్యత్‌లో మన జాతీయ వైద్య పరికరాల తయారీ సంస్థలు ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశాలు ఉన్నాయని గుజరాత్ రాష్ట్రంలోని వాపిలోని మెరిల్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ అంజుల్ జైన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక హిందూ ఫార్మశి కళాశాలలో ఫార్మాసూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ విభాగం వారు 'వైద్య పరికరాల తయారీ-నియంత్రణ'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజుల్ జైన్ తమ సంస్థలో 2006 నుంచి వివిధ కార్డియో వ్యాస్కులర్ డివైసెస్, డయాగ్నోస్టిక్ ఎక్విప్‌మెంట్, ఆర్థోపెడిక్ ఇంప్లాంట్స్, కోవిడ్ పరీక్షలు చేయటానికి ఉపయోడపడే కిట్స్ లాంటి వైద్య పరికరాలను తయారు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వాటి తయారీ విధానం, నాణ్యత పరీక్షలను గురించి కూడా విద్యార్దులకు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఫార్మశి పట్టభద్రులకు వైద్య పరికరాల తయారీ, నియంత్రణ రంగంలో అనేక అవకాశాలు వస్తాయన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు వైద్య పరికరాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఉద్యోగాలు కల్పించే పారిశ్రామిక వేత్తలుగా విద్యార్థులకు ఎదగాలని ఆయన కోరారు. తొలుత మెరిల్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు హిందూ ఫార్మశి కళాశాలతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ)చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మసూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ విభాగం అధ్యాపకులు జి.రామకృష్ణ, ఎం.బీనాదేవి, చల్లా ఆదిలక్ష్మి, షేక్.సంజూద, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు ఉన్నతాధికారి పృథ్వీ నారాయణ అకాల మరణం



విశాలాంధ్ర-గుంటూరు: పోలీసు శాఖలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందిన విశ్రాంత అదనపు ఎస్పీ బీహెచ్ పృథ్వీ నారాయణ సోమవారం అమెరికాలో గుండెపోటుతో అకాల మరణం చెందారు. వివిధ హోదాల్లో పనిచేసిన వీరు గుంటూరు జిల్లా వాసులందిరికీ చిరపరిచుతుడే. ఆయన అకాల మరణం పట్ల విశ్రాంత ఐపీఎస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.మాలకొండయ్య, కాళహస్తి సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. ముఖ్యంగా జర్నలిస్టులతో ఉన్న సన్నిహిత సంబంధాలను ఈ సందర్భంగా నిమ్మరాజు గుర్తు చేసుకున్నారు.

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని తల్లి మందలించిందని డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈఘటన సోమవారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. విజయవాడ వించిపేటకు చెందిన శాన్నం నాగమణి, చలపతిబాబుకు ఇద్దరు సంతానం. ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. నాగమణి మెడికల్ షాపులో పని చేస్తుంది. చలపతిబాబు ఆటో డ్రైవర్. కుమార్తె డీనా వైష్ణవీ(20) ఓ ప్రైవేట్ కళాశాలలో డీగ్రీ చదువుతుంది. సెకండ్ ఇయర్, థర్డ ఇయర్ సెమీస్ట్రీ పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని తల్లి మందలించింది. సోమవారం తల్లిదండ్రులు పనులకు వెళ్లిన తరువాత వైష్ణవీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు ఇంట్లో వెళ్లి చూసేసరికి ఫ్యానుకు వెళలాడుతూ కనిపింది. వెంటనే స్థానికుల సహాయంతో ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికి మృతి చెందిందని నిర్ధారించారు. పోలీసులు సమాచారం రావడంతో ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంగానమ్మ జాతర ప్రారంభం

విశాలాంధ్ర-పామర్రు: వారం రోజుల పాటు గ్రామోత్సవం జరుపుకొని 9నఆలయప్రవేశం జరిగే గంగానమ్మ అమ్మవారి జాతర సోమ వారం ప్రారంభమైంది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 9వ తారీకు ఆదివారం వరకు జరిగే ఈ జాతర జరిపించుకునే గంగానమ్మకు 250 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని వారం రోజుల పాటు అమ్మవారిఘటంను, పోతురాజుగడలనుమేళ తాళాలతో గ్రామంలోఊరేగింపు నిర్వహిస్తామని వివరించారు. తొలి రోజు గ్రామ ప్రముఖులైనబొమ్మారెడ్డి కృష్ణారెడ్డి కమిటీ సభ్యులును ఘనంగా సత్కరించారు.

పది విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి: పదవ తరగతి విద్యార్థులకు వంద రోజులు కార్యాచరణ అమలులో భాగంగా పబ్లిక్ పరీక్షలకు ముందు గ్రాండ్ గ్రాండ్ టెస్ట్ పరీక్షలు నిర్వహించడానికి విద్యాశాఖ విద్యా శాఖ డైరెక్టర్.వి. విజయరామరాజు ఆదేశాలు జారీ చేయడంతో గ్రాండ్ టెస్ట్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమైనాయి. ఈనెల 13 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం ఒకటిన్నర నుంచి 4:30 వరకు జరిగే ఈ పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 530 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొన్నారు.

గంజాయి మహమ్మారిని

కూకటి వేళ్లతో సహా పెకిలించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో గంజాయి మహమ్మారిని కూకటి వేళ్ళతో సహ పెకలించి వేయాలని, మాదక ద్రవ్యాల వినియోగంను కట్టడి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. సోమవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మాదక ద్రవ్యాల అంశాన్ని గళ్ళా మాధవి లేవనెత్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మాదక ద్రవ్యాల మీద ఉక్కు పాదం మోపటం జరిగినది. అయిన కూడా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో చిన్నచిన్న దుకాణాల్లో మైనర్లకు కూడా దీనిని అధికంగా విక్రయిస్తున్నారు. పశ్చిమ నియోజక వర్గం అర్బన్ ప్రాంతం కావటం వలన వివిధ ప్రాంతాల వారు దీనిని అడ్డాగా చేసుకొని గంజాయి, మాదక ద్రవ్యాలను సరఫరాతో పాటు యువతకు విక్రయిస్తున్నారు. పోలీసులు కూడా వారిని అరెస్టులు చేస్తున్న పరిస్థితి ఉంది కనుక హెూం మంత్రి గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటంతో పాటు, నిర్వీర్యమయిన పోలిస్ పెట్రోలింగ్, చెక్ పోస్టులను తిరిగి పునరుద్ధరించాలని కోరారు.

విద్యా విధానంలో సమూల మార్పులు రావాలి

ఒత్తిడి లేని విద్యని విద్యార్థులకు అందించటానికి మనమందరం కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళ మాధవి కోరారు. సోమవారం ఎమ్మెల్యే "జీరో అవర్" లో విద్యావ్యవస్థలో మార్పుల పై కొన్ని సూచనలను ఎమ్మెల్యే సభా దృష్టికి తీసుకొని వచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో అత్యధిక విద్యా సంస్థలు ఉన్నాయి. ఈ పోటి ప్రపంచంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు వంటివి నిర్వహిస్తూ ఉంటే, వారు కూడా మానసిక ఉల్లాసాన్ని పొందుతారు. కాబట్టి పాఠశాల అనుమతులు ఇచ్చేటప్పుడు, వారు క్రీడా మైదానాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించే అనుమతులు ఇవ్వాలని విద్యశాఖ మంత్రి నారా లోకేష్‌ని కోరారు.

CHANGE OF SURNAME

I, **JAAGU NARASIMHARAO** (Old Name), S/o. **Jagu Seetha Ramaiah**, Resident of Door No.25-19-38/1, Sarada Colony, Sampath Nagar Last, Near Seetharamanjaneya Temple, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my surname as **JAGU NARASIMHARAO** (New Name) S/o. **Jagu Seetha Ramaiah**. Hereafter my surname is known as **JAGU NARASIMHARAO** (New Name) S/o. **Jagu Seetha Ramaiah**.

NAME CHANGE

I, **NAVEEN KUMAR P** S/o. **Guntagani Premanandam**, DATE OF BIRTH: 09-12-1992, Address Door No.1/34, New Water Tank Road, Tadikonda Village and Mandal, Guntur District - 522236, Andhra Pradesh. Shall henceforth be known as **GUNTAGANI NAVEEN KUMAR.**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రత్తిపాడు శాఖ వారి తరఫున సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, నా క్లయింటు బ్యాంకు వారు శ్రీ కాకాని ఉమామహేశ్వర రావు, తండ్రి: సత్యనారాయణ గారికి సంబంధించిన రిజిష్టర్డ్ విల్ తేది.01-12-2010న ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం నందు రిజిష్టరు కాబడిన వీలునామా నెం.42/2010-BK3ను తనఖాగా వుంచుకొని వారికి **OCC Limit** మరియు **Housing Loan** ను మంజూరు చేసియున్నారు. సదరు లోన్లు మంజూరుచేయు కాలమందు సదరు వీలునామా దస్తావేజును హామీగా బ్యాంకు నందు భద్రపరచటమైనది. అయితే దురదృష్టవశాత్తు సదరు వీలునామా ఒరిజినల్ బ్యాంకు నందు కనపడకపోవటం జరిగినది. అందువలన సదరు వీలునామా పోయిన విషయం ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేస్తూ సదరు వీలునామా దస్తావేజు ఎవరికైననూ దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలియచేసి అందించగలరు. ఇట్లు గాక ఏవరైననూ సదరు దస్తావేజు ఉపయోగించి ఎట్టి అన్యాక్రాంతములైననూ చేసినయెడల సదరు అన్యాక్రాంతములు నా క్లయింటును బంధించ జాలవనియు మరియు నా క్లయింటు బ్యాంకు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

YAKKANTI JYOTHIRMAYEE B.Tech., L.L.M.
Advocate
Flat No.309, Sarada Parameswari Enclave,
Rajendra Nagar, 3rd Lane,
Guntur - 522006. Cell: 91339 38888

నివాసయోగ్యమైన ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి: నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ నాయకులు లబ్దిదారులతో కలిసి అర్జీలను సచివాలయ అడ్మిన్‌కు అందజేశారు. సోమవారం మంగళగిరి మండలం నవులూరు గ్రామంలోని మక్కవారిపేటలో సచివాలయా అడ్మిన్ కు నిరుపేదలకు ఇంటిని వేసే స్థలాలతో పాటు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదలకు నివాస యోగ్యమైన ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాచకొండ శివ, లబ్దిదారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

విశాలాంధ్ర-దాచేపల్లి: సమాజంలో బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు ప్రజలను కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం దాచేపల్లి, నారాయణపురం ప్రాంతాల్లో ప్రదర్శన నిర్వహించారు. కిశోర బాలికలు, మహిళలపై తరచూ జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలను ఖండించారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత తల్లులకు మొక్కలు పంపిణీ చేశారు. అదేవిధంగా మరికొన్ని మొక్కలను పలు చోట్ల నాటారు. ఈ కార్యక్రమాల్లో దాచేపల్లి, నడికుడి, కేసానపల్లి సెక్టార్ల సూపర్ వైజర్లు శ్రీలక్ష్మి, వరలక్ష్మీ, అరుణశ్రీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

విశాలాంధ్ర-తాడేపల్లి: గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వుల మేరకు, మంగళగిరి నార్త్ డీఎస్పీ. సిహెచ్. మురళి కృష్ణ నేతృత్వంలో తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తాగుతూ అమ్ముతున్న ముద్దాయిని తాడేపల్లి సిఐ బి.కళ్యాణ్ రాజు సిబ్బందితో కలిసి సోమవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లా గుమ్మడి సాయి కుమార్ (సాయ) నాగరాజు(21) విజయవాడకు చెందిన వ్యక్తి అని తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తాగుతూ అమ్ముతున్న వారిపై గట్టిగా పెట్టినట్లు తెలిపారు. తాడేపల్లి టౌన్, సీతానగరం, రైల్వే బ్రిడ్జ్ వద్ద ముగ్గురు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా, ఒక వ్యక్తికి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. విజయవాడకు చెందిన కోటి, ఉండవల్లికి చెందిన మహేష్ అను ఇద్దరు తప్పించుకున్నారని, త్వరలో వారిని పట్టుకుంటామని అన్నారు. 1050 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల
సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంత రావు, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్ మాట్లాడుతూ కూటమి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచారని అన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌ను రద్దు చేసి దాని స్థానంలో ప్రైవేట్ కంపెనీలకు, ఏజెన్సీలకు ఇచ్చే ఆలోచనలో ఉందని ఇప్పటివరకు కార్మికులు ప్రతి నెల ఒకటోవ తేదీన జీతాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐలకు ఎటువంటి ఇబ్బంది లేదని, ఒకవేళ ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే మున్సిపల్ ఆప్కస్ ఉద్యోగ, కార్మికుల జీవితాలతో వారు చెలగాటం ఆడుతారని కావున ప్రైవేట్ కంపెనీలకు, ఏజెన్సీలకు అప్పగించరాదని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆప్కస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తాయని ప్రకటించిన హామీ హామీగానే మిగిలిపోయింది తప్ప ఆచరణలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క నగరంలో జనాభా సంఖ్య పెరిగిపోతున్న కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం, నగర కమిషనర్ మాత్రం పారిశుద్ధ్య పనులు కార్మికుల సంఖ్యను మాత్రం పెంచడం లేదని వాపోయారు. అదేవిధంగా చాలా సంవత్సరాలపాటు విధులు నిర్వహిస్తు మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆప్కస్ ఉద్యోగ, కార్మికుల రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి కోట మాలాద్రి, మంగళగిరి పట్టణ కార్యదర్శి దుర్గారావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్ల వేతనాలను పెంచలేదని వారికి జీతాలు పెంచి న్యాయం చేయాలనీ, అదేవిధంగా కార్మికులకు అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేయాలనీ, బదిలీలుగా పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ కార్మికులుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీధర్, రమేష్, మంగ, బాలాజీ, వెంకటేశ్వర్లు, మాధవి, భూలక్ష్మి, బుజ్జి, సువార్తమ్మ, కోటేశ్వరరావు, వీరయ్య, మలమ్మ, నవీన్, దిలీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

- అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌ను యధావిధిగా కొనసాగించాలి
- కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ నాయకులు, కార్మికుల నిరసన

అక్షరాస్యత పెరుగుదలే లక్ష్యం

విశాలాంధ్ర-రెంటచింతల: వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న నిరక్షరాస్యతను రూపుమాపేందుకు దళితుల్లో విద్య ద్వారా సామాజిక సమనత్వం, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కార్డ్స్ సంస్థ సామాజిక బాధ్యతగా గత 40 సంవత్సరాలుగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అక్షరాస్యతకు కృషి చేస్తోందని సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ కాలనీలో కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశ దరఖాస్తులపై అవగాహన కార్యక్రమం జరిగింది. బాలబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రవేశ మోడల్ పేపర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. విద్య ద్వారా దళితుల జీవితాల్లో మార్పు వస్తుందని పేర్కొంటూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగంపర చుకోవాలని సూచించారు. ఎంట్రన్స్ పరీక్ష ఏప్రిల్ 4వ తేదీన ప్రభుత్వం నిర్వహిస్తున్నందున మోడల్ పేపర్‌ను విద్యార్థులకు అందజేస్తున్నామని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై దృష్టి సారించి విద్యార్థులు సీటు సాధించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎపీవో వేల్పుల రవి, దోర్నాల సుధాకరుడు తదితరులు పాల్గొన్నారు.

సినీ వ్యామోహంతో మోసాలకు గురికాకండి



విశాలాంధ్ర-తెనాలి : సినిమా వ్యామోహంతో వెండితెరపై వెలిగిపోవాలనే మోజుతో చాలా మంది మోసాలకు గురవుతున్నారని, వారు అప్రమత్తంగా ఉండాలని, ఔత్సాహిక నటీనటులకు మా-ఏపీ వ్యవస్థాపకులు, సినీ దర్శకులు దిలీప్ రాజా పిలుపునిచ్చారు. సోమవారం పెదరావూరు ఫిల్మ్ స్టూడియోలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, విజయవాడ, ఒంగోలు, విశాఖపట్నం, తిరుపతి పట్టణాలలో ఆడిషన్ల పేరుతో నకిలీ నిర్మాతలు లక్షల్లో డబ్బు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గుంటూరు పట్టణంలో సినీదర్శకులమంటూ పత్రికల్లో ప్రకటనలు వస్తున్నాయని వాటిని నమ్మకూడదని ప్రజలు ఆలోచించాలని చెప్పారు. సినిమా షూటింగ్ అంటే లైట్లు, జిమ్మిజిబ్, క్రేన్, ట్రాక్ ఇలా 24 శాఖల టెక్నిషిన్లు ఉంటారని చెప్పారు. చిన్న సినిమాలకు భూకంపం వచ్చి బీటలు వారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సినిమాలు తీయడం కన్నా రిలీజ్ చేయించుకోగల శక్తి వుంటేనే సినిమాలు తీయడం సముచితమని నేటి యువతకు సలహా ఇచ్చారు. ఎంతో మంది మోసపోతున్నట్లు తెలియడం వలన అప్రమత్తత కోసం ఈ సలహా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి
ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అనేక సమస్యలతో దుర్భరమైన జీవితాలు వెళ్లబుచ్చుతున్న ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మార్చి 4న రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మంగ శ్రీనివాసరావు, ఆకిటి అరుణ్ కుమార్ సోమవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీ ప్రకారం వాహన మిత్ర పథకం రూ.15,000 తక్షణమే ఆటో కార్మికులకు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21,31 లను రద్దు చేయాలని తదితర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గుంటూరు కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్నటువంటి ధర్నా కార్యక్రమంలో గుంటూరు జిల్లాలోని ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

విలేకరికి ఏపీయూడబ్ల్యూజే నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-మాచర్ల: ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందిన విలేఖరి పేరుపోగు బాబురావును ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, ఆ సంఘం జిల్లా నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ బాబురావుకు ఏపీయూడబ్ల్యూజే అండగా ఉంటుందన్నారు. అధైర్య పడవద్దని బాబురావుకు మందులకు అయ్యే ఖర్చులను యూనియన్ తరపున అందిస్తామన్నారు. అనంతరం రూ.10వేలను ఆర్థిక సహాయంగా అందించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మాగులూరి రాంబాబు, పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, మాచర్ల నియోజకవర్గ కమిటీ సభ్యులు బచ్చు రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన

విశాలాంధ్ర-పెదనందిపాడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రత్తిపాడు సీఐ నాగేశ్వరరావు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పెదనందిపాడు లోని వివిధ పాఠశాలల్లోని విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుపవన్, హెడ్ కానిస్టేబుల్ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

సెకండ్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-దాచేపల్లి: ఇంటర్ పరీక్షల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు, హిందీ, ఉర్దూ పరీక్షలకు 392 మందికి గాను 386 మంది విద్యార్థులు హాజరయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్ బొబ్బిలి వెంకటేశ్వర్లు, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ శివనాయక్ పర్యవేక్షించారు.

ప్రాథమిక దశలోనే వినికిడి సమస్యలను గుర్తించాలి

- ప్రపంచ వినికిడి దినోత్సవ ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): చిన్న పిల్లల్లో వినికిడి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా వారి ఆరోగ్యకర జీవితానికి మంచి పునాది వేయొచ్చని.. చెవి సంరక్షణ, వినికిడి ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలోచనా విధానాన్ని మార్చుకొని.. చెవి సంరక్షణ, వినికిడి ఆరోగ్యంపై సాధికారత సాధిద్దాం.. ఇతివృత్తంతో ఈ ఏడాది ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని, చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే తొలిదశలోనే వినికిడి లోపాలు గుర్తించి, సరైన వైద్యం అందించడం ద్వారా లోపాలను తొలగించవచ్చన్నారు. వినికిడి సమస్యలకు కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయంలో క్షేత్రస్థాయి వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు బృందంగా చొరవచూపాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, పీవో-యూసీడీ వెంకటరత్నం, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, ఎన్‌సీడీ కార్యక్రమం అధికారి డాక్టర్ మాధవి నాయుడు, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

వీఎంసీ, మెప్మా, హోమ్ ట్రయాంగిల్ ఆధ్వర్యంలో సేవలు

విశాలాంధ్ర - విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మెప్మా, హోమ్ ట్రయాంగిల్ సంయుక్తంగా ప్లంబింగ్ సేవలు, విద్యుత్ సేవలు, గృహోపకరణాలు, రిపేరింగ్ సేవలకు, హోమ్ ట్రయాంగిల్ ఆప్ ద్వారా నగర ప్రజలకు నైపుణ్యాన్ని అందించి తద్వారా ఆదాయాన్ని పొందేందుకు సదవకాశం కల్పిస్తున్నట్లు మెప్మా ఎండి తేజభరత్ తెలిపారు. మెప్మా ఎండి తేజ్‌భరత్ సోమవారం గవర్నర్ పేటలోని ఎలక్ట్రిషన్ ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించి అక్కడున్న సర్వీస్ ప్రొవైడర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యే తరుణంలో సర్వీస్ ప్రొవైడర్లను ఆన్‌బోర్డ్ చేస్తున్నారని, ఇప్పటి వరకు 824 సర్వీస్ ప్రొవైడర్లను గుర్తించి వారి సేవలను అతి త్వరలో ప్రజలకు అందించి వారి ఆదాయాన్ని పెంచే విధంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. 824 సర్వీస్ ప్రొవైడర్లకు కేవలం శిక్షణ ఇవ్వటమే కాకుండా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికెట్‌ను అదిస్తున్నట్లు తెలిపారు. వారికి కేవలం ఉచితంగా శిక్షణ ఇవ్వటమే కాకుండా హోమ్ ట్రయాంగిల్ అనే యాప్‌లో ఉచితంగా ఆన్ బోర్డ్ చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో యూసీడీ పీవో వెంకటనారాయణ, నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికుల జీతాలు వీఎంసీనే చెల్లించాలి

విశాలాంధ్ర- విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ ఎస్ చలం, బుద్దే రాజా డిమాండ్ చేశారు. స్థానిక 44వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద సోమవారం విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.26 వేలకు తక్కువగా ఉండరాదన్నారు. కానీ ప్రభుత్వాలు తమ వద్ద నిధులు లేవనే సాకుతో పారిశుధ్య కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ కనీస వేతనాన్ని అమలు చేయడం లేదని తప్పుపట్టారు. పెరుగుతున్న నిత్యవసర ధరలు, కరెంటు బిల్లులు, ఇతర చార్జీలతో సామాన్యులు బతకటం కష్టంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వాలు భారాలు మోపెందుకు సుముఖత చూపుతున్నాయి కాని జీతాలు పెంచేందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పారిశుధ్య కార్మికుల వేతనం రూ.26 వేలకు పెంచి చిత్తశుద్ధి చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ - కంకిపాడు రోడ్డుకు మోక్షం

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ కంకిపాడు రోడ్డును మరమ్మత్తులు చేయడం పట్ల కూటమి ప్రభుత్వానికి బిజెపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె) కృతజ్ఞతలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గుడివాడ నియోజకవర్గ ప్రజలు విజయవాడ వెళ్లి రావాలంటే ప్రాణాలు అరచేతులో పెట్టుకుని వెళ్లి రావాల్సిందన్నారు. ఆ రోడ్డు గురించి గత ఐదు సంవత్సరాలు ఎన్ని పోరాటాలు చేయడం వల్ల నేడు అది ఫలించిందన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడగానే ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌కి జనవని కార్యక్రమంలో ఈ సమస్యపై వినతి పత్రం ద్వారా తెలియజేయడంతో ఆయన వెంటనే అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. భవిష్యత్తు భద్రత దళం వ్యవస్థాపకులు మురళీకృష్ణ ప్రజల చేత పోస్ట్ కార్డులు పోరాటంతో ప్రభుత్వం వెంటనే స్పందించినందుకు అయనకి కూడా ధన్యవాదములు తెలిపారు.

రూ.1,213 కోట్లతో రాయనపాడు రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ. 1213 కోట్ల వ్యయంతో రాయనపాడు రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు.ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో రైల్వేలు, రైల్వే స్టేషన్లను భారీ స్థాయిలో పునరాభివృద్ధి చేయటం కోసం అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 53 రైల్వే స్టేషన్లను రూ. 2,611 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు. అందులో భాగంగా తిరుపతి, నెల్లూరు,తిరుచానూరు రైల్వే స్టేషన్‌ను సౌకర్యాల ఏర్పాటుతో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నారు.విజయవాడ డివిజన్‌లోని రాయనపాడు (ఆర్.వై.పి.) రైల్వే స్టేషన్‌తో పాటు మరో 53 రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఇందులో దీనిని రూ. 12.13 కోట్ల వ్యయంతో రాయనపాడు జంక్షన్ స్టేషన్ మూడు ప్లాట్‌ఫామ్‌లతో నిర్మిస్తున్నారు. విజయవాడ జంక్షన్ సమీపంలో 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ స్టేషన్‌లో మొత్తం 20 రైళ్లు ఆగుతాయి. రాయనపాడు రైల్వే స్టేషన్ చెన్నై - బల్హర్షా - నాగ్‌పూర్ - న్యూఢిల్లీ లైన్‌లోని గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉండి దక్షిణ తీర ప్రాంతంలో అత్యంత రద్దీగా ఉండే లైన్లలో ఒకటి.ఈ స్టేషన్‌ను విజయవాడ బైపాస్ స్టేషన్‌గా ఉండబోతుంది. నాగ్‌పూర్, సికింద్రాబాద్ (వరంగల్ మీదుగా) నుండి విశాఖపట్నం, భువనేశ్వర్, కోల్‌కతా వైపు వెళ్లే అనేక రైళ్లు విజయవాడ రైల్వే స్టేషన్‌కు వెళ్లకుండా రాయనపాడు మీదుగా వెళ్లటానికి ఈ స్టేషన్ ప్రాధాన్యత పెరుగుతుంది.ఈ స్టేషన్‌లో ప్రధానంగా ప్రవేశ వరండా ఏర్పాటు,దివ్యాంగ్లకు అనుకూలమైన టాయిలెట్,స్టేషన్ భవనంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు,ఏ.సి. వెయిటింగ్ హాల్, పార్కింగ్ ప్రాంతాన్ని ఏర్పాటు,ప్లాట్‌ఫామ్ ఉపరితలాన్ని మెరుగుపరచి షెల్టర్ ఏర్పాటు చేయటం జరుగుతుంది ఇప్పటి వరకు 58 శాతం పనులు పూర్త కాగా ఈ ఏడాది చివరి నాటికి మొత్తం ప్రాజెక్టును పూర్తి చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర - అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలను నిరాశపర్చేలా శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ప్రసంగం ఉందని యువనేత బడే గౌతమ్ అన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ మన ప్రాంత సమస్యలను ప్రస్తావించి పరిష్కారం చూపుతారని ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలకు వారి ప్రసంగంలో అధిక భాగం సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లకు భజన చేయడం, ప్రతిపక్షం పై అసత్య ఆరోపణలు చేయడం పైనే సరిపెట్టారని నియోజకవర్గ ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని గౌతమ్ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా చదివే బడుగు బలహీనవర్గాలకు చెందిన వారి పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యనందించి ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత శిఖారాలనుఅధిరోహించాలని ప్రభుత్వ పాఠశాలల్లో గత ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి పాఠ్యాంశాలలో ఇంగ్లీష్‌తోపాటు దానికి తెలుగు అనువాదం కూడా ఇస్తే వాస్తవాలను వక్రీకరించి తెలుగు భాషా ఉద్ధారకుడిలా మాట్లాడటం చూస్తే అధికార తెలుగు భాషా సంఘం అధ్యక్ష పదవి కోసం ప్రయత్నం చేస్తున్నట్లుగా కనబడటాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలుగు భాషకు వచ్చే ముప్పు ఏమీ లేదని ఈ జగత్తు ఉన్నంతవరకు తెలుగు భాష వర్ధిల్లు తుందని అది తెలుగు భాషకున్న గొప్పతనమని దానికెవరూ ప్రత్యేకించి ఉద్ధారణ చేయవలసిన అవసరం లేదని గౌతమ్ అన్నారు. సభలో మాట్లాడిన మిగిలిన సభ్యులంతా వారి ప్రాంత సమస్యల ప్రస్తావన చేస్తుంటే బుద్ధ ప్రసాద్ మాత్రం మన ప్రాంత సమస్యల పట్ల నామ మాత్రపు ప్రస్తావన మాత్రమే తెచ్చి వాటి పరిష్కారానికి ఏమి చేయాలో సూచన చేయకపోవటం ఈ ప్రభుత్వంలో రైతులకు ఎనలేని మేలు జరిగిందని అసత్యాలు చెప్పుకొచ్చిన ఎమ్ఎల్ఏ మండలి రైతులకు గిట్టుబాటు ధర లేక ఎకరానికి 15వేల నుండి 20వేల రూపాయలు నష్టపోయిన విషయాన్ని గుర్తుచేసి ఈ ప్రభుత్వాన్ని గిట్టుబాటు ధర కోసం నిలదీయకపోవడం అత్యంత దారుణం అని గౌతమ్ అన్నారు. ఈ పర్యాయం వచ్చే విలువైన అవకాశాన్నైనా పొగడ్తలకు కేటాయించకుండా సమస్యలపై దృష్టిపెట్టి నియోజకవర్గ ప్రజలకు నమ్మకాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంచేయాలని గౌతమ్ సూచించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : దోమల వ్యాప్తి, నీటి కాలుష్యం కారణంగా ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆయన జిల్లాలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్య, మున్సిపల్, గ్రామీణ నీటి సరఫరా, జిల్లా పంచాయతీరాజ్, బీసీ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల వ్యాప్తి వల్ల డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి కాలుష్యంతో వ్యాప్తి చెందే డయేరియా, కలరా వంటి వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. దీనికోసం ముందుగా డిఎం అండ్ హెచ్ ఓ అధికారితో కూడిన జిల్లాస్థాయి కమిటీ, అదేవిధంగా డిపిఒ, ఆర్డబ్ల్యూఎస్, డీఈవో, ఐసిడిఎస్ పిడి, మున్సిపల్ కమిషనర్లు, వెనుకబడిన తరగతులు, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులతో కూడిన మండల, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి పనిచేయాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని డ్రైనేజీలలో మురుగునీరు సాఫీగా పారే విధంగా పూడికతీత, మరమ్మతులు చేపట్టాలన్నారు. పాత టైర్లు, పారేసిన కొబ్బరి చిప్పలు, మురికి గుంటలు ఉండే చోట్ల నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, విధిగా దోమల నివారణకు మందు పిచికారి చేయాలని సూచించారు. లీకైన తాగునీటి పైపులను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను నిత్యం శుభ్రపరచి క్లోరినేషన్, బ్లీచింగ్ చేయాలని సూచించారు. గ్రామాలలో సచివాలయ ఇంజనీరింగ్ అధికారులతో కలసి ఎమ్ ఎల్ హెచ్ పీ లు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, నీరు కలుషితమైనట్లు గుర్తిస్తే వెంటనే పైఅధికారులకు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో కాచి మరిగించిన నీటిని మాత్రమే పిల్లలకు అందించాలని, వాటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ట, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజన్, బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్, డిపిఒ జే అరుణ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అరుదైన వ్యాధులపై సమగ్ర చర్యలు తప్పనిసరి

వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : అరుదైన వ్యాధులపై సమగ్ర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ ఆధ్వర్యంలో అరుదైన వ్యాధులపై నిర్వహించిన అవగాహన సదస్సును విజయవాడలోని ఫార్చ్యూన్ మురళీ పార్క్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ అధ్యక్షుడు, సీఈఓ ప్రొఫెసర్ రామయ్య ముత్యాల అరుదైన వ్యాధులపై ఆయన కృషి అపారమన్నారు. వీటిపై ఆయన చూపిన సంకల్పం, నిబద్ధత నిజంగా ప్రశంసనీయం అన్నారు. ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందన్నారు. అన్ని అరుదైన వ్యాధులకు పరిష్కారం కనుగొనలేమన్నారు. అయితే, బాధితులకు సౌకర్యం, గౌరవం కలిగిన వాతావరణాన్ని అందించే ప్రయత్నం చేయవచ్చన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం.. ప్రతి లక్ష మందిలో 65 మంది అరుదైన వ్యాధులతో బాధపడుతున్నారని చెప్పారు. గణాంకాలు పరిశీలిస్తే ప్రపంచ జనాభాలో ఐదు శాతం వరకు ఏదో ఒక రూపంలో అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోందన్నారు. కొన్ని వ్యాధులకు పరిమిత చికిత్స అందుబాటులో ఉన్నప్పటికి, చాలా వ్యాధులకు జీవితాంతం చికిత్స అవసరం అవుతుందన్నారు.

భారత ప్రభుత్వం 2021లో 'నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజెస్' ప్రవేశపెట్టిందన్నారు. ఇది అరుదైన వ్యాధులను సమర్థంగా పరిష్కరించేందుకు ప్రత్యేక విధానాన్ని అందిస్తుందన్నారు. ఈ విధానంలో బాధితులు 12 ప్రత్యేక 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' వద్ద నమోదు చేసుకోవచ్చన్నారు. భారతదేశంలో సుమారు 7-8 కోట్ల మంది అరుదైన వ్యాధులతో బాధపడుతున్నారని అంచనా అన్నారు. దీంతో ఈ కేంద్రాలు సరిపోవన్నారు. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అరుదైన వ్యాధుల సమస్యను పరిష్కరించేందుకు సొంత విధానాన్ని రూపొందించాలని తెలిపారు. బాధితుల నుంచి బలమైన ప్రాతినిధ్యం లేకపోవడంతో ప్రభుత్వాలు

తగిన బడ్జెట్ కేటాయించలేకపోతున్నాయని చెప్పారు. ఈ సంస్థ ముఖ్యమైన సిఫార్సుల్లో ఆంధ్రప్రదేశ్‌లో అరుదైన వ్యాధుల కోసం ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్' ఏర్పాటు చేయడం అన్నారు. ఇది అరుదైన వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు మార్గదర్శకత్వం, నమోదుకు అవకాశం కల్పిస్తుందన్నారు. 'రాష్ట్ర ఆరోగ్య నిధి' పథకం ద్వారా 50 లక్షల వరకు ఉచిత ఔషధాలు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐఐఎంఎస్, మంగళగిరి లేదా విశాఖపట్టణంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్) వద్ద ఏర్పాటు చేయడానికి వీలున్నదన్నారు. కేజీహెచ్ ఇప్పటికే 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఆంధ్ర మెడికల్ కాలేజ్ అనుబంధంతో పని చేస్తుందన్నారు. ఇందులో ప్రత్యేక విభాగాలు, సూపర్-స్పెషలైజ్డ్ చికిత్సా సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్యు మ్యాపింగ్ ప్రాధాన్యతను ప్రత్యేకంగా సూచించారన్నారు. అధునాతన జన్యు విశ్లేషణ సాంకేతికతల సహాయంతో జనాభా అధ్యయనం నిర్వహించేందుకు, భారీ స్థాయిలో జన్యు అనుక్రమణ చేపట్టేందుకు ఆయన విశేష కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో బాధితుల గుర్తింపు, నమోదు ప్రక్రియ వేగవంతం అయితే, మెరుగైన వైద్య సంరక్షణ అందే అవకాశాలు పెరుగుతాయన్నారు.

వందల కోట్ల అవినీతికి పాల్పడ్డ సిహెచ్ ఆంజనేయులు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ట్రాన్స్పోర్ట్ కంపెనీలో గుమస్తాగా జీవితం ప్రారంభించిన చలసాని ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ అండదండలతో 2019 లో విజయ డైరీ ఛైర్మెన్ అయ్యారని, అప్పటి నుంచి జిల్లా వ్యాప్తం వందకోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని గన్నవరం నియోజకవర్గం టీడీపీ క్రియాశీలక కార్యకర్త, న్యాయవాది తగరం కిరణ్ బాబు ఆరోపించారు. టీడీపీ పార్టీ కార్యకర్తలకు ఔట్లెట్లు ఇవ్వలేదని, అన్ని వైసీపీ వారికి ఇచ్చారని, పార్టీ కార్యక్రామలలో, ఆందోళనలో ఎక్కడ పాల్గొనలేదని, ఆయనకు విజయ డైరీ ఛైర్మెన్ గా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. గన్నవరం నియోజకవర్గం టీడీపీ క్రియాశీలక కార్యకర్త, న్యాయవాది తగరం కిరణ్ బాబు విజయవాడలో విలేకరుల సమావేసం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తానూ టీడీపీ నాయకుడిని, కార్యకర్తను అని చెప్పుకునే చలసాని ఆంజనేయులు, ఇప్పటి వరకు వంద విజయ డైరీ ఔట్లెట్ లలో 94 ఔట్లెట్లు వైసీపీ నాయకులు కార్యకర్తలకు ఇచ్చారన్నారు. టీడీపీ ఆఫీస్ పై దాడి చేసిన కేసులో నిందితుడుగా ఉన్న రామాంజనేయులు అనే వ్యక్తికి పశ్చిమ గోదావరి జిల్లా కాంట్రాక్టు మొత్తం కట్టబెట్టారని చెప్పారు. వల్లభనేని వంశి అనుచరుడైన శేషుకు నిడమానూరు వద్ద ఔట్లెట్ కేటాయించారని అన్నారు. జగ్గయ్యపేటలో ఒకప్పటి వైసీపీ నేత అల్లుడుకి పాల చిల్లింగ్ కేంద్రాన్ని ఎంతకు కేటాయించారో చెప్పాలన్నారు. వీరవల్లిలో కట్టిన ప్లాంట్ లో స్థలం కొనుగోలు నుంచి నిర్మాణం వరకు అనేక అక్రమాలకు పాల్పడిన ఘనాపాటి అని ఆరోపించారు. వంద కోట్ల రూపాయల వరకు అవినీతికి పాల్పడ్డారని అన్నారు. టీడీపీ పార్టీ కార్యకర్తలకు ఔట్లెట్లు ఇవ్వలేదు, పార్టీ కార్యక్రామలలో పాల్గొనలేదని, ఆయనకు విజయ డైరీ ఛైర్మెన్ గా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లో చరిత్ర సృష్టించిన వెలగపూడి

విశాలాంధ్ర ఉయ్యూరు : వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా చక్కెర పరిశ్రమ స్థాపించి వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలందించిన మహా పురుషుడు వెలగపూడి రామకృష్ణ అని కెసిపి షుగర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఎండి ఇర్మి గార్డ్ కొనియాడారు. మంగళవారం రామకృష్ణ 129వ జయంతి వేడుకలను కర్మాగార ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం 54వ జాతీయ భద్ర భద్రతా దినోత్సవం వేడుకలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్మాగారంలో 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న కార్మికులను, భద్రతా ప్రమాణాలను పాటించిన కార్మికులను ఆమె ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్మాగార జనరల్ మేనేజర్ దాసు, కేన్ జనరల్ మేనేజర్ పున్నారావు చెరుకు రైతు సంఘం అధ్యక్షులు కృష్ణారావు పలువురు కర్మాగార అధికారులు, కార్మికులు, చెరుకు రైతులు పాల్గొన్నారు.

ఆలపాటి విజయం పై సంబరాలు

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఎన్నారై విద్యాసంస్థల అధినేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ అఖండ మెజార్టీతోసాధించిన విజయాన్ని పురస్కరించుకుని మంగళవారం కూచిపూడి సెంటర్లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి వీరంకి తులసీదాస్, నాయకులు తాతా ప్రభాకరరావు, తాతా సత్యనారాయణ (నాని), యార్లగడ్డ రంగారావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర- కంచికచర్ల: స్థానిక అరుంధతి నగర్ నందు అరుంధతి విద్యార్థి సేవ సమితి ఆద్వర్యం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల కొరకు పుస్తకాలు,పెన్నులు,వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది.సమితి సభ్యులు ,విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ ముండ్లపాటి పోతరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గయ్య పేట కే డి సి సి చీఫ్ మేనేజర్ శ్రీ కె. రమేష్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల గురించిన విషయాలను,కెరీర్ గైడెన్స్ లను పిల్లలకు దిశ నిర్దేశం చేశారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించి,జీవితం లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని చెప్పారు. సమితి సభ్యులు వేల్పుల ప్రభాకర్ రావు, మాడుగుల వాసు, నెమలి వాసు ,కొండూరి ప్రవీణ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్యఘర్‌పై అవగాహన

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: సౌరశక్తి విద్యుత్ వినియోగంపై చేపట్టిన సూర్యఘర్ పథకం విషయమై మంగళవారం విస్సన్నపేటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు సూర్యఘర్ పథకం అమలు విధానం, తద్వారా చేకూరే పలు అంశాలను వివరించారు. సమావేశంలో విద్యుత్‌శాఖ ఏఈ విజయభాస్కర్, పలుశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గెలాక్సీ ఎ56 5జీ, గెలాక్సీ ఎ36 5జీలను విడుదల చేసిన సామ్‌సంగ్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, అద్భుతమైన మేధస్సుతోకూడిన గెలాక్సీ ఎ56 5జీ, గెలాక్సీ ఎ36 5జీలనువిడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. సృజనాత్మకతను తిరిగి ఊహించుకోవడానికి అద్భుతమైన శోధన, దృశ్య అనుభవాలతో, పూర్తిగా కొత్త డిజైన్ భాషతో, కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు మెరుగైన మన్నిక, పనితీరును కలిగి ఉంటాయి. అలాగే బలమైన భద్రత, గోప్యతా రక్షణను సైతం కలిగి ఉంటాయి. గెలాక్సీ ఎ56, గెలాక్సీ ఎ36 ఇప్పుడు సామ్‌సంగ్ డాట్ కామ్, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్, పార్టనర్ స్టోర్‌లు ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయి.

మార్కెట్ అస్థిరతల నిర్వహణ హామీతో ఐసిఐసిఐ ప్రు గిఫ్ట్ సెలెక్ట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 'ఐసిఐసిఐ ప్రు గిఫ్ట్ సెలెక్ట్'ను పరిచయం చేసింది. ఇది దీర్ఘకాలిక పొదుపు ఉత్పత్తి, వినియోగదారులకు లిక్విడిటీని అందిస్తూనే హామీ ఇవ్వబడిన తక్షణ ఆదాయాన్ని అందిస్తుంది. ఈ ఉత్పత్తి కస్టమర్లకు హామీ ఇవ్వబడిన ఆదాయం ఎప్పుడు ప్రారంభించాలో ఎంచుకోవడం సహా, హామీ ఇవ్వబడిన ఆదాయం యొక్క వ్యవధి, మెచ్యూరిటీ సమయంలో వారు పొందగల మొత్తం వంటి వాటిని సైతం ఎంచుకునే అవకాశం అందిస్తుంది. అదనంగా, లైఫ్ కవర్ భాగం కుటుంబానికి ఆర్థిక భద్రతను నిర్ధారిస్తుంది. ఉత్పత్తి యొక్క ప్రత్యేక లక్షణాలలో ఒకటి పెరుగుతున్న ఆదాయ ఎంపిక, దీనిలో ఆదాయం సంవత్సరానికి 5 శాతం చక్రవడ్డీ రేటుతో పెరుగుతుంది. తద్వారా వినియోగదారులు ద్రవ్యోల్బణాన్ని నిర్వహించడానికి సహాయపడుతుందని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రొడక్ట్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పాల్టా తెలిపారు.